
16వ పేజీలో...

## ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



ప్రభాత వార్త

సోమవారం 20, జనవరి 2025 16 పేజీలు



పేద రైతు కుటుంబాల్లో ఆనందం

అటవీ-రెవెన్యూ శాఖల వివాదానికి ముగింపు

జాయింట్ సర్వే కోసం పొంగులేటి ఆదేశం

యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు

అశ్వారావుపేట-ప్రభాతవార్త : వందలాది నిరుపేద రైతు కుటుంబాల్లో ఆనందం నింపే వార్త ఇది. దాదాపు ఐదు దశాబ్దాల కాలానికి పైగా వారంతా అలుపెరుగని పోరాటం సాగిస్తున్నా ఏ ప్రభుత్వమూ కనికరించ లేదు. ఏ నాయకుడూ ఆ గోడు వినలేదు. ఇన్నేళ్ళు దాటాక ఇప్పటికి ఆ బడుగుల కుటుంబాలకు న్యాయం జరగబోతున్నది. ఎంఎల్ఏ జారె ఆదినారాయణ, సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ విశేష కృషితో.,సాక్షాత్తూ రెవెన్యూ మంత్రి స్పందించి జాయింట్ సర్వేకి ఆదేశించడంతో సాగుతున్న సమస్యకు పరిష్కారం లభించబోతున్నది. రూ.60కోట్లకు పైగా విలువైన సాగు భూములకు సంబంధించిన అంశం ఇది. అత్యంత ప్రాధాన్యతగల దీని పూర్వాపరాలిలా ఉన్నాయి.

# యాభై ఏళ్ల తర్వాత..మోక్షం



### అటవీ-రెవెన్యూ శాఖల మధ్యన నలిగిన పేదలు

అశ్వారావుపేట గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 911 లో 200 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో బడుగుబలహీన వర్గాల నిరుపేదలు ఏభై ఏళ్ళకు పైగా సాగు చేసుకుని బతుకుతున్నారు. దొంతికుంట-పేటమాలపల్లి గ్రామాలకు చెందిన వీరందరూ భౌతికంగా భూమ్మీద ఉండి వ్యవసాయం చేస్తున్నారే గానీ.,ఇప్పటిదాకా పట్టాదారు పాస్ పుస్తకాలు లేవు. దీంతో బ్యాంకు రుణాలు వగైరా ఆర్థిక సదుపాయాలేవీ పొందలేకపోయారు. అందుకు కారణమేంటంటే ఏదైతే ఈ 200 ఎకరాల సాగు భూమి ఉన్నదో..,ఇది రెవెన్యూ-అటవీ శాఖల మధ్యన సరిహద్దు తగాదాలో మగ్గడంవల్ల. మాదని అటవీ శాఖా..కాదు కాదు మాదేనంటూ రెవెన్యూ లు పరస్పరం వాదులాడుకున్నాయి. అసలింతకీ ఇది ఏ శాఖదో ఇప్పటిదాకా తేలలేదు. బాధితులు మాత్రం

రూ.60 కోట్ల విలువైన సాగు భూములకు విముక్తి


2వ పేజీలో...

# మావోయిస్టు అగ్రనేత దామోదర్ సేఫ్...?

మృతిపై ఎటువంటి ప్రకటన విడుదల చెయ్యని మావోయిస్టు పార్టీ

క్షేమంగా ఉన్నారని భావిస్తున్న కుటుంబ సభ్యులు సానుభూతిపరులు అభిమానులు

చర్ల: జనవరి 19: ప్రభాతవార్త: మావోయిస్టు తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి దామోదర్ ఆలియాస్ బడే చొక్కరావు సేఫ్ ఉన్నట్లు తెలుస్తుంది. చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా పూజరికాంకేర్ పూసుబాక అటవి ప్రాంతంలో రెండురోజుల క్రితం భద్రతా బలగాలకు మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పు జరిగాయి.ఈ ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ప్రకటించారు.మృతుల వివరాలతో సహా వెల్లడించారు.ఈ క్రమంలో సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగనది పేరుతో శనివారం లేఖ విడుదలైంది.

లేఖలో మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి దామోదర్ తోపాటు మరో ఐదుగురు మృతిచెందినట్లు తెలిపారు. దీంతో దామోదర్ మృతి వార్త కలకలం రేపింది..ఓ రాష్ట్ర కార్యదర్శి చనిపోతే తెలంగాణా మావోయిస్టు పార్టీ ఎటువంటి లేఖ విడుదల చెయ్యకపోవడంతో అనేక అనుమానాలకు


2వ పేజీలో...

# గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు
- గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్


3 లో..


5వ పేజీలో...

# ఆటలతో శరీర దృఢత్వం పెరుగుతుంది

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

# యాభై ఏళ్ళ తర్వాత మోక్షం

**(మొదటి పేజీ తరువాయి..)**

పోరాడుతూనే ఉన్నారు. ఏ ప్రభుత్వమైనా..ఏ మంత్రి వచ్చినా..ఏ ఎంఎల్ఏ గెలిచినా విజ్ఞప్తులు చేయడమే పనిగా పెట్టుకున్నారు. ఏదో ఆ సమయానికి మాయ మాటలు చెప్పి తప్పించుకుపోయారు తప్ప పనికాలేదు. 2018 భూప్రక్షాళణ సమయంలోనైనా దారి దొరుకుతుందని వీరంతా ఆశపడ్డారు. కానీ ఆ ప్రక్షాళణ పనికిమాలినదని అర్థమైంది. అప్పటి తహశీల్దార్ వై వెంకటేశ్వర్లు ఏమీ చేయలేక ఈ 200 ఎకరాల విస్తీర్ణాన్ని ప్రొహిబిటెడ్ ప్రాపర్టీలో పెట్టేశారు. నిజానికి భూప్రక్షాళణ కార్యక్రమాన్ని తీసుకున్నదే.,పొజిషన్‌లో ఉన్నవారికి రెవెన్యూ రికార్డులు ఇవ్వడానికి. దానికోసం సర్వేలు చేయాలి. ఎవరు ప్రదేశంమీదున్నారో ధృవీకరించుకోవాలి. అంతే కాదు ప్రత్యేకించి ఈ వివాదం అటు రెవెన్యూ-ఇటు అటవీశాఖల మధ్య నలుగుతున్నందున పెద్దస్థాయిలో జాయింట్ సర్వేలు చేపట్టి నిగ్గు తేల్చాలి. నిజంగా అటవీశాఖదే అయితే పొజిషన్లో ఉన్నవారిని అలానే ఉంచి, అటవీశాఖకు మరో చోట రీఎంబర్స్ చేయాలి. లేదా.,జాయింట్ సర్వేలో ఇది రెవెన్యూ వారిదే అని తేలితే అసలు సమస్యే లేదు. తక్షణం వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చి తీరాలి. కానీ అలా జరగలేదు కదా.,ప్రక్షాళణ అంతా మొక్కుబడిగా నడిపిన సంగతి మనందరికీ తెలిసిందే. పైగా మధ్యమధ్యలో శాటిలైట్ సర్వేలంటూ హడావిడి చేశారు. ఎక్కడా ప్రయోజనం లేదు. అనేకమార్లు వీళ్ళంతా జిల్లా కలెక్టర్‌ని కలిసి గోడు చెప్పుకున్నారు. ఊహూ..నిష్ఫలం.

**జారె ఎన్నికల హామీ**

గడచిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జూపల్లి.రమేష్ విజ్ఞప్తి మేరకు ఈ విషయంలో తాను న్యాయం చేస్తానని జారె.ఆదినారాయణతో బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. గెలిచిన తర్వాత ఈ హామీ అమలుకోసం వీళ్ళిద్దరూ ప్రతీరోజూ శ్రమిస్తూనే ఉన్నారు. అనేకమార్లు ప్రస్తుత కలెక్టర్ దృష్టికి కూడా తీసుకువెళ్ళి, చివరికి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి నివేదించారు.

దశాబ్దాల కాలంగడుస్తున్నదే తప్ప పేదకు న్యాయం జరగడంలేదని, వాళ్ళు సాగులో ఉన్న ప్రదేశం రెవెన్యూదా లేక అటవీశాఖదా అనే మౌలిక సమాచారాన్ని గుర్తించలేకపోతున్నారని మంత్రికి ఫిర్యాదు చేశారు. ఆయన దీనిపై తీవ్రంగా స్పందించారు. అదేంటి ఇన్నేళ్ళూ ఈ చిన్న సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోయారంటూ..,ఉన్నతస్థాయి అధికారులతో మంతనాలు జరిపారు. తక్షణం "జాయింట్ సర్వే జరపాలని" ఆదేశించిన మీదట ఆ మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి ఉత్తర్వులు అందాయి. హుటాహుటిన యంత్రాంగం సమాయత్తమవుతున్నది. అవసరమైన సర్వేయర్లు ఇక్కడికి చేరుకుంటున్నారు. పేద రైతుల కష్టాలు తీరడానికి ఇంకెంతో సమయం లేదు. ఇది నిజంగా ఆ కుటుంబాలకు సంతోషకరమైన వార్తే కదా.

# మావోయిస్టు అగ్రనేత దామోదర్ సేఫ్...?


**(మొదటి పేజీ తరువాయి..)**

తావిచ్చింది.ఇటు తెలంగాణా పోలీస్ శాఖ ఇంటిలిజెన్సీ వర్గాలు సమాచారం కోసం తీవ్రంగా ఆరాతీసారు.మరోవైపు విప్లవ అభిమానులు సానుభూతిపరులు దామోదర్ కుటుంబ సభ్యులు సైతం గందరగోళానికి గురైయ్యారు.అదివారం జరిగే వారపుసంతకు వచ్చే వారిని సైతం పూజరికాంకేర్ ఎదురుకాల్పుల ఘటన దామోదర్ మృతిచెందాడా బ్రతికే ఉన్నాడా అనే కోణంలో విచారణ చేసారు.ఘటన జరిగి మూడురోజులు కావస్తున్నా మావోయిస్టు పార్టీ నుండి ఎటువంటి సమాచారం లేఖపొవడంతో అందోళన నెలకొంది.ఎదురుకాల్పుల సమయంలో అగ్రనేతలు సేఫ్ జోన్ తలదాచుకున్నట్లు స్పష్టం అవుతుంది.కాగా గంగ పేరుతో విడుదలైన లేఖ పోలీసుల పన్నాగమా అనే అనుమానాలు కలుగుతున్నాయి.చత్తీస్‌గఢ్ పోలీసు ఉన్నతాధికారులు కాని తెలంగాణా పోలీస్ ఇంటిలిజెన్సీ వర్గాలు కాని దామోదర్ మృతిపై ఎటువంటి ప్రకటన విడుదల చెయ్యకపొవడంతో అగ్రనేత సేఫ్ గా ఉన్నట్లు సానుభూతిపరులు అభిమానులు బావిస్తున్నారు.

# పుష్కరణ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయండి

## స్థానికులు ఎమ్మెల్యే పాయంకు వినతి

## సానుకూలంగా స్పందించిన పాయం



**బూర్గంపహాడ్, జనవరి 19,ప్రభాతవార్త:** సారపాక పుష్కర వన ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని స్థానికులు పోతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లకు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు బూర్గంపహాడ్ మండలానికి దగ్గరగా ఉన్న భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతోంది స్వామివారిని దర్శించుకోవడానికి ఇతర జిల్లాల నుండి కాకుండా ఇతర రాష్ట్ర నుండి భక్తులు అధికంగా వస్తుంటారని వచ్చేటువంటి భక్తులు బూర్గం పహాడ్ మండలం సారపాక మీదుగా ప్రయాణం సాగిస్తుంటారని వివరించారు. ఈ క్రమంలో భద్రాచలంలో వసతి సదుపాయం దొరకక భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు.

భద్రాచలం చుట్టూ ఉన్న ప్రాంతం పోలవరం ముంపు కారణంగా ఆంధ్రలో కలవడంతో భద్రాచలం అభివృద్ధికి ఆటంకంగా మారిందని ఈ క్రమంలో భద్రాచలం వెళ్లే మార్గమధ్యంలో సారపాక మణుగూరు క్రాస్ రోడ్ దగ్గరలో గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం అప్పటి ప్రభుత్వం పుష్కర వనం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి కాటేజీలు నిర్మించి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని భక్తులు కు ప్రకృతి ప్రేమికులకు ఆహ్లాదకరంగా కాలుష్య రహిత వాతావరణంలో విశ్రాంతి పొందేందుకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. సారపాక పుష్కర వనం ప్రాంతాన్ని పర్యాటకంగా మార్చి ఈ ప్రాంతం అభివృద్ధికి తోడ్పాటు నందించాలని అభ్యర్థించారు.

దీంతో సానుకూలంగా స్పందించిన ఆయన పర్యాటక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానికులు సాంబిరెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

## దశలవారీగా పథకాల అమలు

## ఎమ్మెల్యే పాయం

**బూర్గంపహాడ్,జనవరి 19,ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులకు సముచిత ప్రాధాన్యం ఉంటుందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ఏర్పడిన ఏడాది కాలంలో మహిళలకు పెద్దపీట వేసి సంక్షేమ పథకాలు అమలు చేసిందని, నిరుపేదలు బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని పేర్కొన్నారు. ఈనెల 26 రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తుందన్నారు. ఈ పథకాల కు లబ్ధిదారుల ను గ్రామసభల ద్వారా ఎంపిక చేస్తారని అన్నారు. అధికారులతో పాటు ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామసభలలో పాల్గొని అర్హులైన నిరుపేదలకు దివ్యాంగులకు ఈ పథకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు . సంక్షేమ పథకాలు అందని వారు ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని ప్రతి ఒక్కరికి దశల వారీగా ప్రభుత్వ పథకాలు అందజేస్తామని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని తెలియజేశారు . గత ప్రభుత్వంలో దళిత బంధు బీసీ బందు వంటి పథకాలకు కమిషన్లు దండుకున్నారని అన్నారు . ప్రజా ప్రభుత్వంలో లబ్ధిదారులకు పథకాలు అందుతాయని అన్నారు. మీ కుటుంబలో అనారోగ్య పాలై మెరుగైన వైద్యం చేయించుకోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తుందని అన్నారు. రూ 16,75,000 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను 45 మంది లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో వివాదంగా మారిన ప్రేమికుల వ్యవహారం

**పాల్వంచ క్రైం, జనవరి 19 – ప్రభాతవార్త:** పాల్వంచలో ఓ ప్రేమికుల వ్యవహారం వివాదాస్పదంగా మారిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీస్ స్టేషన్ ఎదుట ఎరగ్రుంటకు చెందిన అబ్బాయి బంధువులు ధర్నాకు దిగారు. అమ్మాయిని తమకు అప్పగించాలని ఆందోళన చేపట్టారు. ఇరు వర్గాలను అదుపులోకి తెచ్చేందుకు, వివాదాన్ని సద్దుమణిగించేందుకు పాల్వంచ డీఎస్పీ సతీష్, ఎస్సై, పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఇరు వర్గాల వారితో మాట్లాడారు. అయినా కొద్దిసేపు ఆందోళన జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ సతీస్ ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ నెల 16వ తేదీన తమ కుమార్తె కనిపించడం లేదని తండ్రి పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. సదరు యువతి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం నాడు సదరు యువతి తాను ప్రేమించిన యువకుడితో కలిసి వచ్చి తాము ఇష్టపూర్వకంగానే వెళ్లిపోయామని ఒకసారి, తన తల్లిదండ్రులు కావాలని మరొకసారి చెప్తున్నారని, అయితే ప్రస్తుతానికి సదరు యువతిని షీ టీం ఆధీనంలో ఉంచామన్నారు. సోమవారం జడ్జి ఎదుట వారిని హాజరు పరుస్తాం. కోర్టు ఉత్తర్వుల ప్రకారమే నిర్ణయం తీసుకుంటాం. అబ్బాయి తరపు వారు సదరు యువతిని తమ తో పంపించాలని డిమాండ్ చేస్తున్నారు., యువ తి ఇష్టానుసారంగా ఎటు కావాలంటే అటు పంపి ంచడం జరుగుతుంది. అయితే తాము ఇష్టపూర్వకంగానే ప్రేమించి వివాహం కూడా చేసు కున్నామని, తమను విడదీయవద్దని, తన ప్రియురాలిని తనతో పంపించాలని సదరు యువకుడు, అతని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి...

**- సమిష్టిగా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు కృషి చేద్దాం....**

*కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:*

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగాకొత్తగూడెం క్లబ్ లో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ అవగాహనా సదస్సులో ముఖ్య అతిథులుగా







ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా ఎస్పీ రోహిత్ రాజులు పాల్గొన్నారు. స్థానిక కొత్తగూడెం క్లబ్ లోని ఫంక్షన్ హాల్ కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లోని సీఐలు,ఎస్సైలు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు లు పాల్గొని మాట్లాడారు. అన్ని శాఖల సమన్వయంతో కొత్తగూడెంలో ట్రాఫిక్ సమస్యను,పార్కింగ్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో పోలీసు వారు చేపట్టే కార్యక్రమాలకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు. అదే విధంగా జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు ముఖ్యమైన ప్రదేశాలలో చేయవల్సిన మార్పుల గురించి, ట్రాఫిక్ సిగ్నల్స్ యొక్క నిరంతర పనితీరు, సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి వివరించారు. అదేవిధంగా జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కలిగి ఉండి జిల్లా పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు. కొత్తగూడెం పట్టణ వ్యాప్తంగా నూతనంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు నిధులు సమకూరుస్తామని అన్నారు. వ్యాపారస్తులు,ఆటో డ్రైవర్లు మరియు పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పోలీస్ వారి సూచనలను పాటించాలని అన్నారు.అన్ని శాఖల వారు సమిష్టిగా ట్రాఫిక్ నియంత్రణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.అనంతరం జాతి రోడ్డు భద్రత మాస ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది స్థానికులు, పోలీసులు పాల్గొన్నారు.

# గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

**- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ**
**- అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు**
**- గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ**
**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

*కొత్తగూడెం, జనవరి 19 - ప్రభాతవార్త:*

రేషన్ కార్డులు , రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫీల్డ్ వెరిఫికేషన్, గ్రామ సభల పై ఆదివారం అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ , స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ విద్యచందన , సీఈఓ నాగలక్ష్మి ,ఆర్ డి ఓ లు,తహసీల్దార్లు , వ్యవసాయ శాఖ అధికారి , సివిల్ సప్లై, ఎంపిడిఒ, వ్యవసాయ అధికారులు,ఎంపీవో లు , మున్సిపల్ కమిషనర్, లతో టెలికాన్ఫిరెన్స్ నిర్వహించి సంబంధిత అధికారుల సందేహాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వే పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభ లకు విస్తృత ఏర్పాట్లు చేయాలని గతంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల మాదిరిగానే 21 నుండి చేపట్టే గ్రామ సభలను నిర్వహించాలని, ప్రతీ రోజు ఒక గ్రామ పంచాయతీ లో మాత్రమే గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మోలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని





సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్లు జారీ చేయడం జరుగుతుందని రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు అందించడం జరుగుతుందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ నెల 21 నుంచి 24 వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలన లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామాజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని , రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పుల కై దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని ఇప్పటికే , గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. ఇంకా మిగిలిన ఫీల్డ్ వెరిఫికేషన్ రెపటి లోగా పూర్తి చేయాలి,గ్రామ సభలో కలెక్ట్ చేసేటప్పుడు హెడ్ ఆఫ్ ద ఫ్యామిలి నంబర్, పేర్లు, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్ అడ్రస్ తీసుకోవాలి. ఎవరిదైనా పేర్లు మిస్ అయితే ప్రజాపాలన మీ సేవ కేంద్రాల లో దరఖాస్తులు చేసుకోవచ్చు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతిదీ రిజిష్టర్ లో నమోదు చేయాలి. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని రేషన్ కార్డుల మంజూరికి దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాల కే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని ఆన్నారు.

## యాదగిరీషుని సేవలో ఎంపీ డా.కే.లక్ష్మణ్

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం రాజ్యసభ సభ్యులు(ఎంపీ) డా.కే.లక్ష్మణ్ కుటుంబ సమేతముగా దర్శించుకున్నారు. దేవస్థాన కార్యనిర్వాహణాధికారి భాస్కర రావు దర్శనం, ఆశీర్వచనం ఏర్పాట్లు గావించారు. అనంతరం శ్రీస్వామి వారి ప్రసాదము, మెమోంటోను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.



# నేరాలు-దారుణాలు

## అప్పుల బాధతో ఉరి వేసుకుని వ్యక్తి మృతి





*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

అప్పుల బాధతో ఓ వ్యక్తి ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే ఇల్లందు పట్టణం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన రెడ్డబోయిన సుమంత్ (36) 6 లక్షల వరకు అప్పుల పాలయ్యాడు. అప్పులు తీర్చలేక ఆర్థిక ఇబ్బందులతో ఆదివారం ఉడివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వృత్తి రీత్యా ఆటోడ్రైవర్ గా పనిచేస్తున్న సుమంత్ కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సుమంత్ మృతితో కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు ఆ ప్రాంతంలో విషాదం నెలకొంది. సుమంత్ మృతి విషయాన్నీ తెలుసుకున్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే భాను హరిప్రియ భౌతికకాయానికి పూలమాలలు వేసిన వాళ్ళ అర్పించారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ ఫౌండర్, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగల్ రాజేందర్ పలువురు నాయకులు నివాళులర్పించారు.

## 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



*ఇల్లెందు అర్బన్ జనవరి 19( ప్రభాతవార్త )*

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఇల్లందు ఏరియా జి.ఎం. వి.కృష్ణయ్య అధికారులకు సూచించారు. జి.ఎం చాంబర్ నందు ఆదివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ జనవరి 26న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక రన్స్ గోల్డ్ స్టేడియం, 24 ఏరియా నందు నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం, ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, సాంస్కృతిక కార్యకలాపాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, ఏరియా రక్షణ అధికారి రామస్వామి, డీజీఎం (ఇఆంధ్ర యం) నాగరాజు నాయక్, ప్రాజెక్ట్ అధికారి కృష్ణమోహన్, డీజీఎం(పర్సనల్)జి.వి.మోహన్ రావు, ఏరియా సివిల్ అధికారి వెంకటేశం, ఇతర అధికారులు ధనుంజయ రెడ్డి, దిలీప్ కుమార్, అంజి రెడ్డి, కే.రామదాసు, మధు బాబు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వంట కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్న ప్రభుత్వం

*పాల్వంచ టౌన్, జనవరి 19 - ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వంట చేసి పెడుతున్న మహిళా వంట కార్మికులకు రోజుకు వంద రూపాయలు ఇస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ ఆరోపించారు, ఆదివారం పాల్వంచ లో సిఆర్ భవన్ లో జరిగిన జిల్లా స్థాయి సదస్సు సత్తెన్నపల్లి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సదస్సు లో పాల్గొన్న నరాటి ప్రసాద్ మాట్లాడుతూ... ప్రభుత్వం గొప్పలు చెప్తూ విద్యార్థులకు బలమైన పౌష్టికఆహారం అందిస్తున్నాం అన్న మాటలకు చేతలకు నక్కకు నాగ లోకానికి తేడా లా ఉంది అని బహిరంగ మార్కెట్ లో నిత్యావసర ధరలు, కూరగాయలు, కోడి గుడ్లు ధరలు ఆకాశాన్ని అంటుచున్నవి ప్రభుత్వం ఇస్తున్న మెనూ చార్జిలు ఎటూ సరిపోవడం లేదన్నారు. ఈ సదస్సు లో రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాధం మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక వంట కార్మికులు తీవ్ర అన్యాయం చేస్తున్నారు ఆడబిడ్డలకు తక్కువ వేతనం ఇస్తున్నారు అని బాండెడ్ లేబర్ లా వంట కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్న పాలకులు సిగ్గు తో తల వంచుకోవాలి అని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు వీ సం శెట్టి పూర్ణ చంద్రరావు, అన్నారపు వెంకటేశ్వర్లు,నిమ్మల రాంబాబు వెంకట్రామయ్య, ప్రభావతి,పద్మ, రమ,శ్రావణి,వెంకటమ్మ,శ్రీ లక్ష్మీ,శాంత,మంగమ్మ,బుజ్జమ్మ,షాజాబెగ్, తదితరులు పాల్గొన్నారు




# గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



తేదీ 20 జనవరి 25 సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# కాళ్ళు లేని వ్యక్తికు కృత్రిమ కాళ్ళు వితరణ చేసిన రోటరీ క్లబ్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



రోటరీ క్లబ్ ఆఫ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి సహకారంతో జగపతి అనే వ్యక్తికి రెండు కృత్రిమ కాళ్ళని (ఆర్టిఫిషియల్ లింబ్స్) అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ .. ఫిబ్రవరి 23న ఉదయం 9 గంటల నుండి రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో, రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి సహకారంతో సహకారంతో కృత్రిమ కాళ్ల (ఆర్టిఫిషియల్ లింబ్స్) క్యాంపు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. భద్రాచలం మరియు పరిసర ప్రాంతాలలో, ప్రమాదవశాత్తు కాళ్ళు కోల్పోయిన వారు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకొని, ఎవరికైతే కృత్రిమ కాళ్లు కావాలో వారు వచ్చినట్లయితే, వారి వద్ద నుండి సంబంధిత కొలతలు తీసుకొని మార్చి నెలలో వారికి ఉచితంగా కృత్రిమ కాళ్ళను ఇవ్వటం జరుగుతుందని అన్నారు. వివరాలుకు రోటరీ క్లబ్ భద్రాచలం వారిని సంప్రదించాలని సూచించారు.ఇట్టి అవకాశాన్ని భద్రాచలం, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు బాలాజీ రావు కార్యదర్శి విద్యాసాగర్ ప్రెసిడెంట్ నామిని అజీమ్ పాస్ట్ ప్రెసిడెంట్స్ యశోదరాంబాబు , వీరయ్య, సుధాకర్ రెడ్డి, మధు సూధన రావు ,రఫీ సభ్యులు బందు నరసింహారావు, వెంకటస్వామి, శ్రీనివాసరెడ్డి శ్రీధర్ రెడ్డి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

*దుమ్ముగూడెం ఆదివారం 19, ప్రభాతవార్త :*



భద్రాచలం నేతాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ హేమంత్ కాకర్ల, డాక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి లు రిబ్బన్ కట్ చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ ఉచిత వైద్యశిబిరంలో ఎముకలు వైద్య నిపుణులు డాక్టర్ హేమంత్ కాకర్ల, ఎముకల వైద్య నిపుణులు ఎం.ఎస్ ఆర్థో డాక్టర్ హేమంత్ కాకర్ల, ప్రముఖ చిన్న పిల్లల వైద్యునిపుణులు డాక్టర్ వై.రాజశేఖర్ రెడ్డి, జనరల్ వైద్యులు డాక్టర్ సుకన్య రెడ్డి లు వైద్య శిబిరానికి వచ్చిన 250 మంది ప్రజలకు అవసరమైన వారికి రూ.2500ల విలువగల ఎముకల సాంద్రత బీఎండీ పరీక్ష, అలాగే గుండెకు సంబంధించిన ఈసీజీ పరీక్ష, షుగర్ పరీక్ష ఉచితంగా నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించి, విజయవంతం చేసినందుకు ప్రజలకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డా.నరసింహారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాకవి వేమన మహనీయుడు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



ప్రజా కవి వేమన జయంతిని పురస్కరించుకుని ఆదివారం భద్రాచలం రాఘవ నిలయం నందు రాఘవ నిలయ రెడ్డి అసోసియేషన్ సభ్యులు రాఘవ నిలయం కార్యదర్శి రమణారెడ్డి, సుధాకర్ రెడ్డి, గాదె మాధవరెడ్డిలు వేమన చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. 15 వశతాబ్దానికి చెందిన ప్రజాకవి గాయకుడు, ఆధ్యాత్మికవేత్త, ప్రజలందరినీ సన్మార్గంలో దైవభక్తితో,విలువలతో, బ్రతకటానికి సన్మార్గం ఎలా తెలుసుకోవాలో పద్యాల రూపంలో తెలియపరచిన మహనీయుడు అని,విశ్వదాభిరామ వినరవేమ అనగానే గుర్తొచ్చే కవి ఎవరైనా ఉన్నారా అని అంటే ఇన్ని వందల సంవత్సరాల తరువాత కూడా ప్రతి తరానికి గుర్తొచ్చేది వేమన అన్నారు. 5000.. పైచిలుకు పద్యాలని తెలుగులో అనుసంధానం చేసి అందరికీ అర్థమయ్యేలా కవిత్వాన్ని రచించిన మహనీయుడని కొనియాడారు. అటువంటి విలువైన పద్యాలని రాబోవు తరాల వారికి అన్ని భాషల్లో అనుసంధానం చేసి భావితరాలకి అటువంటి చక్కటి పద్యాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు దారా బాలాజీ రావు, మోత్కూరి వీరయ్య, యశోద రాంబాబు, మెడికల్ షాప్ మధు, షేక్ అజీమ్, శ్రీధర్ రెడ్డి, విద్యాసాగర్, చలపతిరావు, మేనేజర్ నరేందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో అన్నదానం

**-164వ వారానికి చేరిన బృహత్కర కార్యం**

*చర్ల, ప్రభాతవార్త :*



ప్రతి ఆదివారం చర్ల మండల కేంద్రంలో మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఆదివారం 164వ వారానికి చేరుకుంది. అన్నదానాన్ని రాళ్ళపల్లి సుబ్రహ్మణ్యం, హిమజ దంపతుల కుమార్తె ధృతిక జన్మదినం, మన్నేపులి శ్రీనివాసరావు,లక్ష్మీ మరియు మన్నేపల్లి కార్తీక్ ల సహకారంతో సుమారు 250 మందికి భోజనాలు పెట్టామని చైర్మన్ డా.లయన్ నీలిప్రకాష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గత 164 వారాలుగా జరుపుతున్న బృహత్కర కార్యానికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గత 28 వారాలుగా అన్నదానంలో అరటిపండ్లను పంపిణీ చేస్తున్న బళ్ళారి రవికు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రౌతు నర్సింహారావు, ముమ్మనేని అరవింద్, శిరిపురపు శివ, దొడ్డ ప్రభుదాస్, పాశికంటి సంతోష్, బండి వేణు, దొడ్డి సూరిబాబు, సొల్లంగి నాగేశ్వరరావు, కర్నాటి మధు, పోలూరి శ్రీను, ఉమ్మలేటి మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# పినపాక ఎమ్మెల్యే పాయం ను కలిసిన సింగరేణి మాల ఉద్యోగుల సంఘం నాయకులు.

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 19:*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మాల ఉద్యోగుల సంఘం నాయకులు సీఎంవోఏఏ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జి కళ్యాణ్ రామ్, మణుగూరు ఏరియా పీకే ఓసీ 2గని అసిస్టెంట్ మేనేజర్ టి రామ్ శంకర్ లు మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్చాన్ని అందజేశారు. మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి ,నిట్టా జీవరత్నం, ఎస్ గణేష్ రెడ్డి, టి.సుబ్బారెడ్డి, పప్పుల జాన్, బల్లెం సురేష్ ,బర్ల శ్వేతన్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలు రాజకీయాల్లోకి వస్తే బానిసత్వం నిర్మూలన జరుగుతుంది

**-బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్**

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల మండలం కేంద్రం లో ఉన్న బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ చర్ల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల ప్రధాన కార్యదర్శి కొండా కౌశిక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్(ప్రజా పంథా) పార్టీ చర్ల మండల నాయకురాలు పూజారి సామ్రాజ్యం బహుజన్ సమాజ్ పార్టీ లో చేరారు. పార్టీ జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ మొదటిగా పార్టీ కండువా కప్పి సామ్రాజ్యంను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ .. మహిళలు రాజకీయాలు చేయడం వల్లనే వారిపై రుద్దబడిన సామాజిక బానిసత్వం నిర్మూలన జరుగుతుందని, ఆర్థిక స్వావలంబన సాధికారత నెరవేరాలంటే మహిళలు తప్పకుండా రాజకీయాలు చెయ్యాలని, అందుకు బీఎస్పీ పార్టీ సరైన వేదికని అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజక వర్గ అధ్యక్షుడు కొండా చరణ్, నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, నియోజక వర్గ కోశాధికారి కొప్పుల నారాయణ, దుమ్ముగూడెం బీఎస్పీ మండల అధ్యక్షులు పాయం ప్రసాద్, పార్టీ చర్ల మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఐ ఎన్ టి యు సి

*బూర్గంపహాడ్ జనవరి 19,ప్రభాతవార్త:*

సారపాక ఐటీసీలో ఈనెల 31న జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికలలో పోటీ చేస్తున్న ఐఎన్టియుసి మిత్రపక్షాలు బూర్గంపహాడ్ మండలంలో ఆదివారం భారీ బల ప్రదర్శన చేశారు. నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో మార్పు కావాలంటే ఐ ఎన్ టి యు సి రావాలి అనే నినాదంతో భారీ ర్యాలీ నిర్వహించారు .ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. గెలుపు దిశగా అడుగులు వేస్తూ సాలిడ్ ఓటు బ్యాంకు ఉండడంతో తటస్థ ఓటర్లను తమ వైపు తిప్పుకుందేందుకు ప్రచారం ముమ్మరం చేశారు. ఈ ర్యాలీలో మిత్రపక్షాల నాయకులు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# అన్నదానానికి వితరణ

*భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:*



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ సన్నిధిలో నిర్వహించే స్వామివారి అన్నదానానికి జైశ్రీరామ్.. అనపర్తి వాస్తవ్యులు శ్రీ పులగం రామకృష్ణా రెడ్డి రూ 1,00,000/.. విరాళంగా అందించారు .. కుతుకులూరు. విలేజ్ అనపర్తి. మండలం..తూర్పు గోదావరి జిల్లా

# అంగరంగ వైభోగంగా రామయ్య నిత్య కళ్యాణం:

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ఆదివారం నిత్య కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4:30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి రామయ్యకు సుప్రభాత సేవ ఆరాధన, సేవా కాలం,నిత్య బలిహరణ మరియునిత్య హోమాలు నిర్వహించారు అనంతరం శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన నిత్య కళ్యాణ మండపంఅయిన బేడా మండపంలో వుంచి ముందుగా విశ్వక్సేన ఆరాధన పుణ్య వచనం చేశారు. అనంతరం అర్చక స్వాములు వేదమంత్రోచ్చరణలు నడుమ రామయ్యకు నిత్య కళ్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. తదుపరి సువర్ణ తులసి దళాలతో సహస్ర నామార్చన నిర్వహించారు.పదుల సంఖ్యలో దంపతులు నిత్య కళ్యాణం లో పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధ లతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం స్వామివారి అంతరాలయ దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు

# ప్రమాద రహిత పట్టణంగా కొత్తగూడెంను తీర్చిదిద్దుదాం

## - పార్కింగ్ కోసం స్థలాలను అన్వేషించాలి

<u>*కొత్తగూడెం, జనవరి 19 - ప్రభాతవార్త:*</u>

సమన్వయంతో పనిచేసి కొత్తగూడెం పట్టణాన్ని ప్రమాద రహిత పట్టణంగా తీర్చి దిద్దుదామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకోని కొత్తగూడెం క్లబ్బులో ఆదివారం జరిగిన పోలిసు సిబ్బంది, వ్యాపారస్తులు, ప్రైవేటీ వాహన డ్రైవర్లు, పట్టణ ప్రముఖులతో ఏర్పాటు చేసిన సదస్సుకు వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. ట్రాఫిక్ నియంత్రణ కేవలం పోలీసులదే కాదని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రమాదాల నియంత్రణకు సహకరించాలని, మద్యం, నిర్లక్ష్యం ప్రమాదాలకు ప్రధాన కారణమని వాహదారులు గుర్తించి నడుచుకోవాలన్నారు. రోడ్ల అభివృద్ధికి తగినన్ని నిధులు



రాబడుతున్నామని, రోజురోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా రోడ్లను అభివృద్ధి చేసుకువాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి సెంటర్లు ప్రమాదాలను గుర్తించేందుకు సిసి కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. పార్కింగ్ స్థలాల ఏర్పాటుకోసం ప్రభుత్వ శాఖలు స్థలాలను అన్వేషించి నీవెందిక అందించాలని సూచించారు. చిరువ్యాపారులు రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు ఏర్పాటు చేయడంవల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని, నిబంధనలు పాటించి షాపులు ఏర్పాటు చేసికువాలని సూచించారు. కార్పొరేషన్ ఏర్పాటుతో పోలిసు శాఖ, రోడ్డు ట్రాఫిక్ శాఖ, మున్సిపల్ శాఖపై మరింత బాధ్యత పెరుగుతోందని, సమన్వయంతో పనిచేసి



సమస్యలను అధిగమించాలని కోరారు. అనంతరం రోడ్డు భద్రత వారోత్సవాల ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, తహసీల్దార్ పుల్లయ్య, ఆర్టీవో వెంకటనారాయణ, ఆర్ అండ్ బి డి ఈ, నాగేశ్వర్ రావు, కమిషనర్ శేషాంజనస్వామి, ఆర్టీసీ డిపో మేనేజర్, వేందర్ గౌడ్, వార్డు కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, వంగ వెంకట్, రమణమూర్తి, వి మల్లికార్జునరావు, భూక్యా శ్రీనివాస్, ధర్మరాజు, పల్లపోతు సాయి, అబిద్, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, రత్నకుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆటలతో శరీర దృఢత్వం పెరుగుతుంది

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

<u>*కొత్తగూడెం లీగల్, - ప్రభాతవార్త:*</u>

ఆటలతో శరీర దృఢత్వం పెరుగుతుందని పని విధానాలలో పడి ఆటలకు పాటలకు దూరమైన పరిస్థితిల నుండి బయటపడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. కొత్తగూడెం రిపబ్లిక్ డే సందర్భంగా పురస్కరించుకొని కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం రామవరం సాధన గ్రౌండులో క్రికెట్ మ్యాచ్ జరిగింది ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ శారీరక మానసిక పునరుత్తేజానికి వీలు కలిగిన మానసిక ఉల్లాసం కలుగుతుందని ఆయన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ... అందరూ క్రీడల



వల్ల నూతన ఉత్తేజాన్ని చేకూర్చుకుంటారని, కోర్టు కుటుంబంలోని సభ్యులు అందరూ కలిసి విధంగా క్రీడలు ఆడుకోవడం వలన ఒకరికొకరు స్నేహం పెంపొందించబడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కే శిరీష, వి. శివానాయక్, న్యాయవాదులు పలివెల సాంబశివరావు, పోసాని రాధాకృష్ణమూర్తి, అణంబ్రోలు రాంప్రసాదరావు, గాజుల రామమూర్తి, పాతూరి పాండురంగ విటల్, అరకాల రవికుమార్, వి.రామకృష్ణ, నాగరాజు, పప్పుల ప్రసాద్, దొడ్డ ప్రసాద్, మెండు రాజమల్లు, ఉప్పు అరుణ్, గడిపల్లి మహేశ్వరరావు, యు. సునీల్, కాసాని



రమేష్, రమేష్, ఎం. డి.సాదిక్ పాషా, దొడ్డ సమంత్, సంకుబాపన అనుదీప్, వేముల మధుకర్, రావిలాల రామారావు, కార్తీక్, దేవదాస్, ఎస్. రామారావు, జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, లగడపాటి సురేష్, దీకొండ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. గెలుపొందిన జ్యూడిషల్ డిపార్ట్మెంటు టీము విన్నర్స్, లాయర్స్ టీం రన్నర్స్, క్రీడాకారులకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతుల ప్రధానం చేయబడుతుందని క్రీడా సాంస్కృతిక కార్యదర్శి దూదిపాల రవికుమార్ తెలిపారు.

# కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు ఉధృతం చేస్తాం

<u>*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*</u>

కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు ఉధృతం చేస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజె రమేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణలు తెలిపారు, ఆదివారం నాడు వ్యవసాయ కార్మిక, కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్మిక, కర్షక ఐక్యతా దినోత్సవ సభకు రేపాకుల శ్రీనివాస్, కున్సోత్ ధర్మా, కె.సత్య లు అద్యక్ష వర్గంగా వ్యవహరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు, అదేవిధంగా ఎల్ టీ కంపెనీ అధినేత సుబ్రహ్మణ్యన్ వారంలో 90 గంటలు పని చేయాలని చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు, పెట్టుబడి దారుల లాభాల కోసం కార్మికుల శ్రమ దోపిడి చేయడం కోసం పని



గంటలు పెంచాలంటున్నారన్నారు, కొత్త లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలు మరియు మతతత్వ దాడుల నుండి భారతదేశాన్ని రక్షించడానికి భవిష్యత్ పోరాటాల కోసం రైతులు కార్మికులు ఐక్యం కావాలని అన్నారు. భవిష్యత్తులో కార్మికులు, కర్షకుల ఐక్య పోరాటాలకు బీజం వేసిన విజయవంతమైన సమ్మె ఇది. ఆనాటి పోరాట స్ఫూర్తితో వ్యవసాయ కార్మికులు మరియు కార్మిక సంఘాలతో కలిసి రైతు ఒక సంవత్సర కాలం చేసిన సుదీర్ఘ పోరాటం తర్వాత బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవలసి వచ్చింది. ఈ కాలంలో జరిగిన అతిపెద్ద శాంతియుత పోరాటం ,700 మందికి పైగా రైతుల బలిదానంతో రైతుకార్మికుల ఐక్యతతో సాధించిన విజయమని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు శెట్టి వినోధ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్న, సూరం ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, తులసీరాం, రాములు, రఘు, బాలు, సంధ్య, జ్యోతి, రుహీన, రాజు, గణేష్, అరుణ, రాజారావు తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నిసిన్స్ ట్రేడ్ యూనియన్ పోస్టర్ ఆవిష్కరణ



<u>*కొత్తగూడెం టౌన్, జనవరి 19 - ప్రభాతవార్త:*</u>

కొత్తగూడెం ఉర్దూ ఘర్ తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నిషన్స్, ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు ఉర్దూ ఘర్ అధ్యక్షులు నయీమ్ ఖురేషి ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ ట్రేడ్ యూనియన్ కొత్తగూడెం భద్రాద్రి జిల్లాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షరీఫ్, నయీమ్ ఖురేషిలు మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ వ్యవస్థపక రాష్ట్రా అధ్యక్షులు జడల అంజయ్య, రాష్ట్రా రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లుగా జీవిస్తున్న సోదరులందరూ ఐక్యమత్యంగా పనిచేస్తూ ఆత్మగౌరంతో జీవించాలని, కథ 40 ఏళ్లగా ఏళ్ల క్రితం ప్రైవేట్ ఎలక్ట్రిషన్స్ అండ్ వైర్మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసి గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఇలానే ఎనలేని కృషిచేసి ట్రేడ్ యూనియన్‌ని రాష్ట్రస్థాయి గుర్తింపు తెచ్చిన ఘనత జడల అంజయ్యకి దక్కుతుందని, ప్రతి జిల్లా మండల స్థాయి అధ్యక్షులు జడలు అంజయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మండల అధ్యక్షులు బాలకృష్ణ, రామవారం అధ్యక్షులు మల్లేష్, కొత్తగూడెం మండల అధ్యక్షులు సమద్, సీనియర్ ఎలక్ట్రీషియన్ వి రామ్మూర్తి ,మండల సహాయ కార్యదర్శి అనిల్ పాలు, కొత్తగూడెం మండల సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, చుంచుపల్లి కోశాధికారి షేక్ అజ్గర్ అలీ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా కన్వీనర్‌గా బాలాజీ నాయక్

<u>*కొత్తగూడెం టౌన్, జనవరి 19 - ప్రభాతవార్త:*</u>



లంబాడీ హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్‌గా నునావత్ బాలాజీ నాయక్, కో కన్వీనర్ గా గుగులోత్ మోహన్ నాయక్ నియమితులయ్యారు. ఆదివారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన లంబాడీ హక్కుల పోరాట సమితి ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో లంబాడీ హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్‌గా నునావత్ బాలాజీ నాయక్, కో కన్వీనర్ గా గుగులోత్ మోహన్ నాయక్ లను నియమిస్తూ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ నియామక పత్రాలు అందిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జాతి హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ గారికి, న్యాయవాది, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి కోటియ నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణ్, చదర్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ నాయక్, జాతీయ రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: కొత్వాల

*పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:*
తెలంగాణా రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు వడ్డుగూడెంలో అధికారులు నిర్వహిస్తున్న సర్వేను కొత్వాల ఆదివారం పరిశీలించారు. మున్సిపల్ కమీషనర్ సుజాత తోపాటు ఇంటింటికి వెళ్లి ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా, రేషన్ కార్డులు లపై వివరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. గత ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా కాంగ్రెస్



ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు పరుస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఒకే దఫా 2 లక్షల రుణమాఫీ చేశారన్నారు. ఈ నెల 26 వ తేదీ నుండి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు, రేషన్ కార్డులు పంపిణీ, రైతులకు ఎకరాకు 12 వేల రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలు ప్రారంభించనున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి మద్దతు పలకాలని కొత్వాల కోరారు. కొత్వాలను సన్మానించిన మహిళలు వడ్డుగూడెంలో పర్యటించిన కొత్వాలను, మున్సిపల్ కమీషనర్ సుజాత ను మహిళలు శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సత్యనారాయణ, చావా రవి, యాసిన్, మోలాబీ, సీనియర్ కాంగ్రెస్ ఎస్వీఆర్కే ఆచార్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు చింత నాగరాజు, నందిగామ జయరాజు, కొత్తపల్లి రవి, కటుకూరి శేఖర్, ఖాసీం, సోములపల్లి సత్యనారాయణ, మహబూబ్, షహనాజ్ బేగం, తదితరులు పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## ఐ ఎన్ టీ యు సి సెంట్రల్ కమిటీ లో కొత్తగూడెం నాయకులకు స్థానం

### - రజాక్‌ను సన్మానించిన ఏరియా నాయకులు



*రుద్రంపూర్, జనవరి 19 - ప్రభాతవార్త:*
ఐ ఎన్ టీ యు సి సెంట్రల్ కమిటీలో కొత్తగూడెం కార్మికులకు ప్రాధాన్యత ఇచ్చినందుకు, స్థానం కల్పించినందుకు కొత్తగూడెం ఏరియా సింగరేణి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ను ఆదివారం కార్మికులు సన్మానించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. ఐ ఎన్ టీ యు సి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, సింగరేణి ఐ ఎన్ టీ యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సెంట్రల్,వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ కృషి తో పలువురు ముఖ్య నాయకులకు స్థానం కల్పించి డిప్యూటీ జనరల్ సెక్రటరీ గా బూటుక రాజేశ్వర్ రావు, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా ,సివిల్ డిపార్ట్మెంట్ మల్లారపు కొమరయ్య, జె వి ర్ ఓసీ నుండి పోశం శ్రీనివాస్, కిష్టారం నుండి హెచ్ ఓ ఎం అశ్వక్, తదితరులకు సెంట్రల్ కమిటీలో స్థానం కల్పించడంలో కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బూటుక రాజేశ్వర్,,చిలక రాజయ్య,పోశం శ్రీను, మల్లారపు కొమర య్య, సకినాల సమ్మయ్య, చెనిగరపు కుమార్., రామ్ శంకర్, చిట్టిబాబు, ప్రభాకర్, రూపేష్, భరత్, కోటేశ్వరరావు, రెడ్డి బ్రదర్స్ ,జాడి ప్రసాద్, జానీపాషా,సత్తెరాజు,కళ్యాణ్,షరీఫ్,భాస్కర్,డేవిడ్,కిషోర్ పాల్గొన్నారు.

## రజాక్ ను సన్మానించిన ఏరియా నాయకులు

*రుద్రంపూర్, జనవరి 19 - ప్రభాతవార్త:*



ఐ ఎన్ టీ యు సి సెంట్రల్ కమిటీలో కొత్తగూడెం కార్మికులకు ప్రాధాన్యత ఇచ్చినందుకు, స్థానం కల్పించినందుకు కేజీమ్ సింగరేణి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ను ఆదివారం కార్మికులు సన్మానించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ..ఐ ఎన్ టీ యు సి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, సింగరేణి ఐ ఎన్ టీ యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సెంట్రల్,వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ కృషి తో పలువురు ముఖ్య నాయకులకు స్థానం కల్పించి డిప్యూటీ జనరల్ సెక్రటరీ గా బూటుక రాజేశ్వర్ రావు, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా ,సివిల్ డిపార్ట్మెంట్ మల్లారపు కొమరయ్య, జె వి ర్ ఓసీ నుండి పోశం శ్రీనివాస్, కిష్టారం నుండి హెచ్ ఓ ఎం అశ్వక్, తదితరులకు సెంట్రల్ కమిటీలో స్థానం కల్పించడంలో కృషి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బూటుక రాజేశ్వర్,,చిలక రాజయ్య,పోశం శ్రీను, మల్లారపు కొమరయ్య, సకినాల సమ్మయ్య, చెనిగరపు కుమార్., రామ్ శంకర్, చిట్టిబాబు, ప్రభాకర్, రూపేష్, భరత్, కోటేశ్వరరావు, రెడ్డి బ్రదర్స్ ,జాడి ప్రసాద్, జానీ పాషా,సత్తెరాజు, కళ్యాణ్, షరీఫ్, భాస్కర్, డేవిడ్, కిషోర్ తదితరులు పిల్గొన్నారు.

## జీటీఏ టేబుల్ కేలండర్‌లు ఆవిష్కరణ...

### - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 19 - ప్రభాతవార్త:*
కొత్తగూడెం ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జీటీఏ) ఆధ్వర్యంలో టేబుల్ క్యాలెండర్లను కొత్తగూడెం ఎం ల్ ఏ కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించారు.జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లాల్ సింగ్, ఎం.మోహన్ రావులు మాట్లాడుతూ... రాజ్యాంగ పరంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు దక్కవలసిన పర్యవేక్షణ అధికారుల పదోన్నతులు రెండు దశాబ్దాల కాలంగా ఇవ్వక పోవటం, తద్వారా విద్యా వ్యవస్థ లో కొరవడిన పర్యవేక్షణ తీరును ప్రస్తావిస్తూ, విద్యాశాఖ అభివృద్ధికి పాటు పడవలసినదిగా కోరారు.కొత్తగూడెం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తున్న కూనంనేనిని జి టీ ఏ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి షేక్ దస్తగిరి, జిల్లా ఉపాధ్యక్షులు చందర్ రావు, దేవీలాల్, కోశాధికారి భాస్కర్, జిల్లా సమన్వయ కర్త టేకులపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్ ఏలూరి మధు, కార్యదర్శులు బాలాజీ, , రత్నకుమార్, భీమా, నర్సింహారావు, రమేష్‌లు పాల్గొన్నారు.

## రేపటి నుంచి వార్డు సభలు

### - షెడ్యూల్ విడుదల చేసిన మున్సిపల్ కమిషనర్

*కొత్తగూడెం టౌన్, జనవరి 19 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు 1వ వార్డు నుంచి 36వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, రైతు భరోసాల కోసం ధరఖాస్తు చేసుకున్న వారిలో లబ్దిదారులను ఎంపిక చేసేందుకు వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

- ఈ నెల 21వ తేదీన ఉదయం: 1, 5, 15, 16, 31, 33 వార్డులు,
  మద్యాహ్నం : 2, ,6, 17, 34 వార్డులు
- ఈ నెల 22వ తేదీన ఉదయం : 3, 7, 18, 22, 23, 35 వార్డులు
  మద్యాహ్నం : 4, 8, 19, 24, 32, 36 వార్డులు.
- ఈ నెల 23వ తేదీన ఉదయం : 9, 13, 20, 27 వార్డులు,
  మద్యాహ్నం : 10, 14, 21, 28 వార్డులు,
- ఈ నెల 24వ తేదీన ఉదయం : 11, 25, 29 వార్డులు
  మద్యాహ్నం : 12, 26, 30 వార్డులు

## పేకాట స్థావరంపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 19 - ప్రభాతవార్త:*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి నలుగురు పేకాట రాయుళ్లను, 23,060 నగదు, ఒక సెల్ ఫోన్, సిజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు విశ్వసనీయ సమాచారం ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## శ్రీరక్ష ఆసుపత్రిని సందర్శించిన కొత్వాల

*పాల్వంచ టౌన్, జనవరి 19 - ప్రభాతవార్త:*
సంక్రాతి పండుగ రోజు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగిన శ్రీరక్ష ఆసుపత్రిని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సందర్శించారు. ఆదివారం ఆసుపత్రికి వెళ్లిన కొత్వాల శ్రీరక్ష ఆసుపత్రి వైద్యులు డాక్టర్ స్వాతి, డాక్టర్ రామ్ ప్రసాద్ లను పరామర్శించారు. ప్రమాదం జరిగిన ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించారు.

## ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం



*పాల్వంచ టౌన్, జనవరి 19 - ప్రభాతవార్త:*
ములకలపల్లి మండలం పరిధిలోని పూసుగూడెం గ్రామంలో నిర్మాణంలో వున్న వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి కేటీపీఎస్ యూనియన్ నాయకులు, పాల్వంచ నివాసి అక్కినపల్లి వెంకటేశ్వర్లు 5 వేల రూపాయలు విరాళం ఇచ్చారు.రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు చేతుల మీదగా దేవాలయం కమిటీకి 5 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కాపర్తి వెంకటాచారి, మోతుకూరు రవి, కాసర్ల రామారావు, కాంగ్రెస్ నాయకులు మస్నా శ్రీనివాస్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, అజిత్, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల ఇంటర్ కాలేజీలో అడ్మీషన్లకు ధరఖాస్తుల ఆహ్వానం

*పాల్వంచ టౌన్, జనవరి 19 - ప్రభాతవార్త:*
పాల్వంచ పట్టనంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల ఇంటర్ కళాశాల కొత్తగూడెం బాలికలు 1లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అడ్మీషన్లకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బిపాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపుల కోసం ఇంగ్లీష్ మీడియంలో ముస్లీం, మైనార్టీ, ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఓసీ విద్యార్థినులకు పరిమిత సీట్లు కలవని, రాష్ట్రంలో కార్పోరేట్ కళాశాలకు ధీటుగా అత్యుత్తమ ఫలితాలను అందిస్తూ అత్యున్నతమైనటువంటి లెక్చర్లతో ఉచితంగా పోటీ పరీక్షలకు, కాంపిటేటీవ్ పరీక్షలకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత భోజన వసతి సదుపాయం ఉంటుందని చెప్పారు. ఈ నెల 18 నుంచి వచ్చేనెల 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని, మరింత సమాచారం కోసం 9550472464, 8919403948, 9581786989 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## ప్రజావాణి రద్దు

*కొత్తగూడెం, జనవరి 19 - ప్రభాతవార్త:*



సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న సంక్షేమ పథకాలు అమలులో భాగంగా చేపడుతున్న సర్వేలో జిల్లా అధికార యంత్రాంగం అంతా నిమగ్నమై ఉన్నందువలన సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐ డి ఓ సి కార్యాలయానికి రావద్దని సూచించారు.

# గ్రామ సభల ద్వారా లబ్ధిదారులు ఎంపిక



*మధిర జనవరి 19 (ప్రభాతవార్త)*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ గృహాలు పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు తెలిపారు. ఆదివారం తన కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు కమిషనర్ సంపత్ కుమార్ వ్యవసాయ శాఖ ఏవో సాయి దీక్షిత్ లతో కలిసి ఆయన మున్సిపాలిటీ తోపాటు రూరల్ మండలం పరిధిలో లబ్ధిదారులు ఎంపికకు సంబంధించి గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుండి నాలుగు ప్రతిష్టాత్మకమైన పథకాలను అమలు చేయనున్నదని అన్నారు. లబ్దిదారుల ఎంపిక కోసం ఈ నెల 21 నుండి 23 వరకు మున్సిపాలిటీలో వార్డుల వారీగా, మండలంలో గ్రామాల వారీగా గ్రామ సభలో నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ అర్హులైన లబ్ధిదారుల అందరికీ రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కుల గణనలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారిని సర్వే చేసి మండలంలో 1190 మందికి, మున్సిపాలిటీలో 756 మందికి రేషన్ కార్డులు అందించడం జరుగుతుంది అన్నారు. అలాగే చేరికలు తొలగింపులకు సంబంధించి గతంలో ఉన్న నివేదికలను, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిని కూడా పరిగణలోకి కూడా జరుగుతుందని ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని తాసిల్దార్ తెలిపారు. రైతు భరోసా ఈ పథకం ద్వారా సాగుకు అనువుగా గుర్తించిన, ధరణిలో ఉన్న ప్రతి ఎకరాకు ఏడాదికి 12,000 చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో 40728 ఎకరాల భూమిని గుర్తించినట్లు తెలిపారు ఇందిరమ్మ ఆత్మీయ భరోస ఈ పథకం కింద గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కార్డు ఉండి, 2023 24 సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కూలీలకు సంవత్సరంలో 6 వేల చొప్పున రెండు సార్లు రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ గృహాలు ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల వద్దకు అధికారులు వెళ్లి సర్వే చేయడం జరిగింది అన్నారు. గ్రామ సభలో ఈ పథకాలకు అర్హులైన వారిని గుర్తించడం జరుగుతుందని తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

## మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఏసు రత్నం



*మధిర జనవరి 19 (ప్రభాతవార్త)*

పారిశుద్ధ్య కార్మికులని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టర్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఏసు రత్నం రాష్ట్ర సహాయ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మధిర మున్సిపాలిటీ కార్మికులతో వీరు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యేసు రత్నం కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి కార్మికులను పర్మినెంట్ చేసే అంతవరకు కనీస వేతనాలు రూ. 26 వేలు అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా మున్సిపల్ కార్మికులకు ప్రతి నెల ఒకటో తారీకు నాడు ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లోఉన్న పీ ఎఫ్, ఈ ఎస్ ఐ బకాయిలను వెంటనే చెల్లించాలని, కార్మికులపై పని భారాన్ని తగ్గించాలి బస్తీలు రోజు రోజుకు పెరుగుతున్నాయి కాలనీలకు అనుగుణంగా కార్మికులను కూడా పెంచాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. ఇంట్లో ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలన్నారు. ప్రతిరోజు కార్మికులకు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విధులు నిర్వహించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. మున్సిపల్ కార్మికులకు ఇచ్చినట్లుగానే డైలీ వేజెస్ గా విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కూడా జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలి కార్మికులకు కనీస వేతనాలు పెంచకుంటే ఫిబ్రవరి నెలలో పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ , సీపీఐ మధిర పట్టణ కార్యదర్శి బెజవాడ రవి , ఏఐటీయూసీ మధిర డివిజన్ అధ్యక్షులు చెరుకూరి వెంకటేశ్వరరావు , ఏఐటీయూసీ నాయకులు యంగల ఆనందరావు , మున్సిపల్ యూనియన్ నాయకులునగేంద్రం ,నరేష్ ,కుమార్ ,మార్థమ్మ ,బుజ్జి ,శ్రీకాంత్ ,కుమారి తదితరులు పాల్గొన్నారు

# మధిర ఆర్టీసీ డిపో ఆధునీకరణకు రూ.10 కోట్లు



*మధిర జనవరి 19 (ప్రభాతవార్త)*

మధిర బస్టాండ్ డిపో ఆధునీకరణ కోసం తెలంగాణ ఆర్టీసీ బోర్డు రూ.10 కోట్ల నిధులు మంజూరుకి ఆమోదం తెలిపింది. శనివారం హైదరాబాదులో జరిగిన ఆర్టీసీ బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు జిల్లాలో మధిర డిపోకు ప్రత్యేకంగా పది కోట్లను మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాగా ఈ ప్రతిపాదన నెల రోజుల క్రితమే ఆమోదం పొందగా, నిధుల కేటాయింపు ప్రస్తుతం అధికారికంగా జరిగింది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులో ఉన్న మధిర నియోజకవర్గం వ్యవసాయ, వ్యాపార, వాణిజ్యపరంగా సుదీర్ఘమైన సంబంధాలను కలిగి ఉంది. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్న లక్ష్యంతో ప్రత్యేకమైన ప్రణాళికతో నిధుల కేటాయింపులు చేస్తున్న డిప్యూటీ సీఎం మధిర డిపో పై దృష్టి సారించడం గమనార్హం. ఆర్టీసీ డిపో పరిధిలో ఉన్న సుమారు రెండున్నర ఎకరాల భూమితో పాటు ప్రస్తుతం డిపో బస్టాండ్ నిర్మాణం ఉన్న ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని అటు ప్రయాణికులకు సంస్థ ఆర్థిక వనరులను సృష్టించుకునే దిశగా ప్రస్తుతం కేటాయించిన నిధులతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించడం జరిగింది. మధిర డిపో బస్టాండ్ అభివృద్ధి చేయడంతో పాటు కొత్తగా బస్సులను కేటాయించడం, తద్వారా దూర ప్రాంతాలకు సర్వీసులు నడపడం ద్వారా ఈ ప్రాంత ప్రజల కు ఆర్టిసి చేరువ కావాలన్న ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఒక దశలో మధిర డిపోను మూసివేసేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం యోచించిన క్రమంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు మధిర కు చెందిన రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ఏకతాటిపై నిర్వహించిన ఉద్యమం ఆనాడు స్థానిక శాసన సభ్యునిగా ప్రస్తుత డిప్యూటీ సీఎం ప్రభుత్వం తో చర్చించడం ద్వారా డిపో యదా స్థితిలో కొనసాగడం తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రానికి డిప్యూటీ సీఎం గా ఉన్న నేపథ్యంలో మధిర డిపోను జిల్లాలో ప్రత్యేకమైనదిగా గుర్తించేందుకు ఆయన చొరవ చూపడం పట్ల అన్ని వర్గాల ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పథకాలకు అర్హులైన వారిని ఎంపిక చేయాలి



*బోనకల్, ప్రభాతవార్త :*

పభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు అర్హులైన వారిని ఎంపిక చేయాలని తాహసిల్దార్ అనిశెట్టి పున్నమ్ చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు , రేషన్ కార్డుల జారీ, 4 పథకాలకు సంబంధించి గ్రామ సభల నిర్వహణకు సంబంధించి అన్ని గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ బృందాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా తహసిల్దార్ , ఎంపీడీవోలు మాట్లాడుతూ.. సర్వేలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, గ్రామాలలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు ఈనెల 21 నుంచి 24 వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు ఏర్పాటుచేసి అర్హులైన వారి వివరాలను ప్రకటించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*

పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 2005 – 2006 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం స్థానిక కర్నాటి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. 18 సంవత్సరాల అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, నాటి పాఠశాల లోని మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు సుమతి, సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి , శారద, ఎంఏ షరీఫ్, బాణాల శ్రీనివాస్ చారి, జ్ఞాన కుమారి లను శాలువా కప్పి, మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మానస,వరలక్ష్మి, రమ్య , బి.శోభా, సునంద, హేమలత, నవత, లలిత, శోభ, సరస్వతి, శ్యామల, మహేశ్వరి, స్వప్న, స్రవంతి, సఫియా సుల్తానా, భాగ్యలక్ష్మి, అరుంజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు భారీ షాక్

**కాంగ్రెస్‌లో ఎర్రుపాలెం**

**మండల నాయకులు**

**మధిర అభివృద్ధికి కలిసి రావాలని**

**రాజీయ పక్షాలకు భట్టి**

**విక్రమార్క పిలుపు**



**ఎర్రుపాలెం, జనవరి 19, ప్రభాతవార్త:**
మధిర నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎర్రుపాలెం మండలంలోని 31గ్రామపంచాయతీల నుంచి బీఆర్ఎస్ మండల, గ్రామస్థాయి నాయకులు ఆపార్టీకి రాజీనామా చేసి ఆదివారం సాయంత్రం ఎర్రుపాలెం మండలం సఖినవీడు గ్రామంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంఎసీ చైర్మన్ చావా రామకృష్ణ, మాజీ ఎంపీపీ చావా అరుణ, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, వైస్ఎంపీపీ రామకోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మూల్పూరి శ్రీనివాస్, మువ్వా స్వప్న తదితరుల ఆధ్వర్యంలో వందలాదిమంది బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి భట్టి విక్రమార్క కాంగ్రెస్ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాగద్వేషాలు లేకుండా మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అవకాశం వచ్చేవిధంగా ఈ ఎన్నికల్లో ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించిన మధిర ప్రజల రుణం తీసుకోవడానికి నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేయాలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. మధిర నియోజకవర్గ ప్రజలు తలెత్తుకొని తిరిగే విధంగా రాష్ట్రంలో ఉపముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తానన్నారు. నాగార్జునసాగర్ టెయిలెండ్ థర్డ్ జోన్‌లో ఉన్న ఎర్రుపాలెం వ్యవసాయ భూములను రెండో జోన్‌లోకి తీసుకువచ్చానని త్వరలో ఆపనులకు టెండర్లు పిలవనున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో ఎర్రుపాలెం, మధిర మండలాల్లోని కొన్ని గ్రామాలు, సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న మరికొన్ని గ్రామాలకు సాగర్‌జలాలు అందించడానికి ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. మధిరలో పాల విప్లవం తీసుకురావడానికి ఇందిరమ్మ డెయిరీని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మధిరలో రానున్న పాల విప్లవంతో ఈ నియోజకవర్గం దేశంలోనే ఆదర్శంగా నిలబోతుందని వెల్లడించారు. నియోజకవర్గంలోని మహిళలకు వడ్డీలేని రుణాలు ఇప్పించడానికి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 17వ యూసుఫ్ కప్

## విజేత కొత్తగూడెం జట్టు

**బూర్గంపహాడ్, జనవరి 19,ప్రభాతవార్త:**
బూర్గంపహాడ్ మండల కేంద్రంలో జరుగుతున్న యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ కప్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం హోరా హోరీగా సాగింది. ఫైనల్లో సారపాక , కొత్తగూడెం జట్లు తలపడగా మొదట బ్యాటింగ్ చేసిన ఫరీద్ ఎలెవన్ కొత్తగూడెం జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేసింది. 155 పరుగుల విజయ లక్ష్యం తో బరిలోకి దిగిన గుంటుపల్లి ఎలెవన్ సారపాక జట్టు 15 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 138 పరుగులే చేసి ఓటమి చవిచూసింది. కొత్తగూడెం జట్టు లోని బ్యాటర్ నితిన్ 56 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకున్నాడు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. మాట్లాడుతూ క్రిడలు అనేవి యువతలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీసి వారి ప్రతిభను ప్రపంచ నలుమూలలు చాటిచెప్పడానికి దోహదపడతాయని తెలిపారు. టోర్నీ ప్రథమ ద్వితీయ నగదు బహుమతులు 30,000,20వేల రూపాయలు స్పాన్సర్లు గుగులోత్ కిషోర్ శివరాం నాయక్, బుద్ధరాజు నవీన్ బాబులు విజేతలకి అంద జేయగా, ట్రోఫీ స్పాన్సర్ దేగల రాజు యాదవ్ విజేతలకు ట్రోఫీలు అందజేశారు. వ్యక్తిగత విభాగం లో టోర్నీ మాన్ ఆఫ్ ది సిరీస్ అంతర్మయ (చేజింగ్ ఎలెవన్ పాల్వంచ),బెస్ట్ బ్యాట్మాన్ ప్రణయ్ (చేజింగ్ ఎలెవన్ పాల్వంచ), బెస్ట్ బౌలర్ రియాజ్ (చేజింగ్ ఎలెవన్ పాల్వంచ), బెస్ట్ కీపర్ మల్లికార్జున్ ( ఏ బి ఆర్ గ్రీన్ ఎలెవన్, బెస్ట్ ఫీల్డర్ నాగ(ఫరీద్ ఎలెవన్, కొత్తగూడెం) లకు అందజేశారు. మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి,తదితరులున్నారు.

## ఆంగ్లేయుల కాలం నాటి నుండి ఉన్నా..

# అద్దె భవనంలోనే కొనసాగుతున్నా

**-దుమ్ముగూడెం తపాలా కార్యాలయం**

**-సొంత స్థలం ఉన్నా.. భవనాన్ని నిర్మించలేకపోతున్న తపాలా శాఖ**

**-165 సంవత్సరాల చరిత్ర కలిగిన దుమ్ముగూడెం తపాలా కార్యాలయం**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
బ్రిటిష్ హయాంలో ఆంగ్లేయులు భారతదేశాన్ని తన గుప్పెట్లో ఉంచుకుని పరిపాలన సాగించిన సమయం నుండి దుమ్ముగూడెం తపాలా కార్యాలయం కొనసాగుతూ ఉన్నా ఇంత వరకు సొంత భవనం లేక అద్దె భవనంలోనే కొనసాగుతున్న పరిస్థితి




దుమ్ముగూడెంలో నెలకొంది. ఆనాడు బ్రిటిష్ కాలంలో పాలకులు దుమ్ముగూడెంను కేంద్రంగా చేసుకుని ఈ ప్రాంతంలో కార్యకలాపాలు పరిపాలన సాగించే వారు. దుమ్ముగూడెం వద్ద గోదావరి నదిపై బ్రిటిష్ ఇంజనీర్ సర్‌ఆర్థర్‌కాటన్‌దొర ఈ ఆనకట్టను నిర్మించిన చరిత్ర ఈ ప్రాంతంలో ఉంది. 1867లో గోదావరిపై ఆనకట్ట నిర్మాణాన్ని పూర్తి చేశారు. అప్పుడే దుమ్ముగూడెం పరిసర ప్రాంతం అయిన గంగోలు గ్రామం వద్ద బ్రిటిష్ వారు నిర్మించిన తపాలా కార్యాలయం మొండి గోడలు నేటికి దర్శనమిస్తున్నాయి. ఆనాటి నుండే తపాలా కార్యాలయంలో సమాచార సేవలు ప్రజలు అందుతుండేవి. బ్రిటిష్ వారు నియమించిన అధికారులకు సమాచారం చేరవేయడంలో దుమ్ముగూడెం తపాలా కార్యాలయం ప్రసిద్ధి గాంచింది. ఆనాడు కాకులు దూరని కారడవిగా పేరుగాంచిన భద్రాచలం ప్రాంతంలో తపాలా సేవలకు గాను బ్రిటిష్ సిబ్బంది గుర్రాలపై బల్లెంను ఆయుధంగా చేసుకుని సమాచారాన్ని చేరవేయడానికి వచ్చి వెళ్లేవారు. గంగోలు ప్రాంతం వద్ద నిర్మించిన తపాలా కార్యాలయం కాలక్రమేణా దుమ్ముగూడెం గ్రామానికి చేరింది. అప్పటి నుండి సుమారు 165 సంవత్సరాల పాటు ఈ ప్రాంత ప్రజలకు తపాలా సేవలను అందిస్తూ ఇప్పటికీ కొనసాగుతుంది. భారతదేశ స్వాతంత్ర్యం అనంతరం దుమ్ముగూడెం తపాలా కార్యాలయం ఎంతో పేరు ప్రసిద్ధలు గాంచింది. ఇదిలా ఉండగా ... ఆనాటి నుంచి నేటి వరకు అద్దె భవనంలోనే తపాలా కార్యాలయం ఉంటూ సేవలు అందిస్తున్నా ఇంత వరకు సొంత భవనం నిర్మాణం లేక అద్దె భవనంలోనే కొనసాగుతూ సిబ్బంది అనేక అగచాట్లు పడుతున్నారు.

**-సొంత స్థలం ఉన్నా నిర్మాణానికి నోచుకోని వైనం**

దుమ్ముగూడెం గ్రామంలో తపాలా కార్యాలయ నిర్మాణానికి సొంత స్థలం ఉన్నా ఇప్పటి వరకు సొంత భవనం నిర్మించుకోలేని దుస్థితి నెలకొంది. గతంలో కంటే దుమ్ముగూడెం మండలంలోని బ్రాంచీ తపాలా కార్యాలయాలు గణనీయంగా పెరిగాయి. దుమ్ముగూడెం మండలంలోని 29 బ్రాంచ్ పోస్టు ఆఫీసులు ఉండగా .. దుమ్ముగూడెం కేంద్రంగా నడుస్తున్న సబ్ పోస్టాఫీసు కేంద్రంగా చేసుకుని ప్రజలకు తపాలా సేవలను తపాలా శాఖ అందిస్తుంది. ఎన్ని ప్రభుత్వాలు మారిన తపాలా శాఖకు ఒక శాశ్వత నిర్మాణ భవనాన్ని నిర్మించుకోవడంలో తపాలా శాఖ ప్రజాప్రతినిధులు విఫలమయ్యారనే చెప్పుకోవచ్చు. దుమ్ముగూడెం మండలంలోని అనేక గ్రామాలకు తపాలా శాఖ ద్వారా కార్యకలాపాలు సేవలు అందిస్తున్నా ఎంతో ఘన చరిత్ర కలిగిన దుమ్ముగూడెం సబ్ పోస్టాఫీసు నూతన భవన నిర్మాణానికి చొరవ తీసుకోవాలని సిబ్బంది నియామకాలు కూడా పెంచాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.



**-ఎంపీ చొరవ తీసుకోవాలి**

బ్రిటిష్ కాలం నుంచి తపాలా సేవలు అందిస్తున్న దుమ్ముగూడెం సబ్ పోస్టాఫీసు కార్యాలయ భవన నిర్మాణానికి మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ చొరవ తీసుకోవాలని ఈ ప్రాంత చరిత్ర, ఇక్కడ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తపాలా శాఖ భవన నిర్మాణ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి దుమ్ముగూడెం సబ్ పోస్టాఫీసు కార్యాలయ నిర్మాణానికి చొరవ తీసుకోవాలని దుమ్ముగూడెం మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# నేడు ఏఎంసి పాలకమండలి బాధ్యతల స్వీకరణ

**ఈనెల 29 తర్వాత ప్రమాణ స్వీకారోత్సవం**

**ఏడాది తర్వాత మార్కెట్కు నూతన పాలక మండలి**





*ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి*

. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా ప్రకటించిన పాలకమండలి నేడు సోమవారం బాధ్యతలు స్వీకరించనుంది. ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఈనెల 29వ తేదీ తర్వాత నిర్వహించాలని పాలకమండలి నిర్ణయించింది. 29వ తేదీ వరకు మంచి ముహూర్తాలు లేకపోవడంతో ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రస్తుతానికి వాయిదా వేసుకున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ముందుగా సోమవారం పాలకమండలి అధ్యక్షులు ఎల్లగర్ల హనుమంతరావు, వైస్ ప్రెసిడెంట్ తల్లాడ రామారావుతో పాటుగా, మరో 12 మంది సభ్యులు నేడు ఉదయం 10:30 గంటలకు ఛార్జి తీసుకొని ఉన్నట్లు మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఎల్లగర్ల హనుమంతరావు ప్రభాతవార్తకు తెలియజేశారు. దాదాపు ఏడాది కాలంగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కు పాలకమండలి లేకుండా అచ్చంగా అధికారులు మాత్రమే వ్యాపార లావాదేవీలను రైతులకు ధరల విషయంలో వ్యత్యాసాలు రాకుండా ఇబ్బందులు జరగకుండా చూసుకుంటున్నారు. పలు సందర్భాల్లో తూకాల్లో మోసాలు జరుగుతున్నాయని ప్రభుత్వ మద్దతు ధర రైతుకు ఇప్పించే విషయంలో క్వాలిటీ పేరుతో కొంత ఇబ్బందులు పెడుతున్నారనే విమర్శలు వచ్చినప్పటికీ మొత్తంగా చూసినప్పుడు పాలకి మండలి లేకుండానే మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గ్రేట్ టు అధికారులు ఇతర అధికారులు జిల్లా జాయింట్ కలెక్టర్ లు పర్యవేక్షణలో లావాదేవీలు నడిపిస్తూ వచ్చారు. కాగా నేటి నుంచి నూతన పాలకమండలి బాధ్యతలు తీసుకుంటున్నందున ఇకపై మార్కెట్లో జరిగే క్రయవిక్రయాలు అన్నింటిపైన పాలకమండలి అజయ్ ఉంటుంది. రైతులు తమకు జరుగుతున్న అసౌకర్యాలు లేదా ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే మార్కెట్ కమిటీ దృష్టికి తీసుకు వెళితే సమస్యల పరిష్కారం కోసం వేగంగా చర్యలు తీసుకున్న అవకాశం ఉంటుంది. మొత్తం మీద నూతన పాలకమండలి నేటి నుంచి తమ కార్యకలాపాలను ప్రారంభించబోతోంది.

# ఎస్సీ వర్గీకరణ చేసి తీరాల్సిందే

**అట్టడగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు దక్కాలి**

**ఇది మాల ,మాదిగల సమస్య కాదు ఎస్సీ వర్గీకరణ**

**మేధావుల సంఘీభావ సదస్సులో వక్తల మనోభావన**

**పలు ప్రజా సంఘాల, బిసి సంఘాల, రాజకీయ పార్టీల సంఘీభావం**



*ఖమ్మం, జనవరి 19, ప్రభాత వార్త :*

ఎస్సీ వర్గీకరణ వెంటనే చేసి తీరాల్సిందేనని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ఇది మాల, మాదిగల మధ్య గొడవ కాదని, రెండు కులాల సమస్యగా చూడొద్దని హితవు పలికారు. జాషువా సాహిత్య వేదిక, స్వర్ణ సామాజిక అధ్యయన వేదిక, బిసి సంఘాల జెఏసి, తెలంగాణ పీపుల్స్ జెఏసి ఆధ్వర్యంలో "ఎస్సీ వర్గీకరణ మేధావుల సంఘీభావ సదస్సు" ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్లో ఆదివారం జరిగింది. జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు ముప్పా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో పలు, కుల, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, విద్యావేత్తలు, సామాజికవేత్తలు పాల్గొని ప్రసంగించి సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్సీ తాత మధు, ప్రముఖ రాజకీయ, సామాజిక, ఆర్థిక విశ్లేషకులు ఐవి రమణారావు, రవి మారుత్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నేత అవునూరి మధు,మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ మాల, మాదిగల పంచాయతీ కాదన్నారు. కొంతమంది అలా వ్యవహరిస్తూ చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు . అట్టడగు వర్గాలకు సమానంగా రాజ్యాంగ ఫలాలు దక్కాలనేది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారన్నారు. అందుకే సమాజంలో అట్టడుగున ఉన్న మాదిగ, మాదిగ ఉప కులాలతో పాటు ఎస్సీలోని అన్ని కులాలకు వారి వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు దక్కేందుకు అందరూ సమైక్యంగా ఉండాలన్నారు. అదే సందర్భంలో మాల, మాదిగలు రెండూ అణగారిన వర్గాలనేది గమనించాలన్నారు. సదస్సులు, సమావేశాలకు పరిమితం కాకుండా ఒక కార్యాచరణ ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం అభినందనీయమని, అందరూ అండగా ఉండాల్సిన అవసరముందని పేర్కొన్నారు. సమగ్ర సర్వే ద్వారా 91 శాతంగా బిసిలు, ఎస్సిలు, ఎస్టిలు, మైనార్టీలు ఉన్నట్లు తెలుస్తోందని, వీరంతా ఐక్యంగా రాజ్యాధికారం కోసం పోరాడాలని సూచించారు. ఈ మేరకు ఎస్సి వర్గీకరణ పోరాటానికి సంఘీభావం తెలిపారు. సదస్సులో కాంగ్రెస్ నుండి నల్లమల వెంకటేశ్వరరావు, చోటే బాబా, కోట రాంబాబు, , టిడిపి నుండి కూరపాటి వెంకటేశ్వర్లు, సిపిఐ నుండి శింగు నర్సింహారావు, సిపిఎం నుండి ఎం.సుబ్బారావు, మాస్‌లైన్ నుండి ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నుండి అవునూరి మధు, ఆప్ నుండి ఎన్.తిర్మల్, పిఆర్‌టియు నుండి మనోహర్‌రాజు, యుటిఎఫ్ నుండి జివి నాగమల్లేశ్వరరావు, టీయూడబ్ల్యూజే టి జె ఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, టీవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ ,మాదిగ ఉద్యోగుల సమాఖ్య నుండి గురు ప్రసాద్, బివి రాఘవులు, ఎమ్మార్పీఎస్ నేతలు తురుగంటి అంజయ్య, ఆనందరావు, రాము, జూనియర్ లెక్చరర్స్ నుండి నయిం పాషా, బార్ అసోసియేషన్ నుండి శ్రీనివాసరావు, ప్రముఖ సిఏ మందా కృష్ణ తదితరులు ప్రసంగించి సంఘీభావం తెలిపారు. జాషువా సాహిత్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ప్రముఖ లాయర్ మేకల సుగుణారావు, దేవిరెడ్డి విజయ్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,జాషువా సాహిత్య వేదిక సభ్యులు కొండ్రు బ్రహ్మం, నామా పురుషోత్తం, కన్నెగంటి వెంకటయ్య, ఐనాల సైదులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# యువకళోత్సవ్ 2025 పోస్టర్ ఆవిష్కరణ

*ఖమ్మం కల్చరల్ జనవరి 19 ప్రభాతవార్త:*

శ్రీ ముప్పా పద్మావతి రంగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో "యువ కళోత్సవ్ 2025" పోస్టర్ ను ఆదివారం ఖమ్మంలో ఆవిష్కరించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఈనెల జనవరి 25వ(శనివారం )తేదీలో ఖమ్మంలోని ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ పాఠశాలల బాల బాలికలకు సాహితీ సాంస్కృతిక కార్యక్రమ విభాగాల్లో (610 తరగతుల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన,వక్తృత్వ, పాటలు, బృందా నృత్యాల పోటీలు, 15 తరగతుల విద్యార్థులకు విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహిస్తామని కన్వీనర్ శ్రీ ఆర్ ఎన్ ప్రసాద్ తెలిపారు ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫె మ అధ్యక్షులు ఫౌండర్ చైర్మన్ ముప్పా శ్రీనివాసరావు జిల్లా ప్రైవేట్ విద్యాసంస్థల ప్రెసిడెంట్ జి .కాంతారావు పట్టణ ప్రైవేటు పాఠశాలల ప్రెసిడెంట్ జాఫర్ మతీన్ యువ కళోత్సవ కోఆర్డినేటర్ ఎం యశ్వంత్ ,ప్రోగ్రాం ఇంచార్జ్ ఎస్వీ రమణ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముప్పా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మకత ను వెలికి తీసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. మరిన్ని వివరాల కొరకు ఈ నెంబర్స్ ని 8885235231 9573410452 9440654015 9989101218 సంప్రదించాలని కోరారు.




## ఆలోచింపజేసిన సంకల్పం నాటిక మహిళా పాత్రధారులతో అద్భుత ప్రదర్శన

*ఖమ్మం కల్చరల్ జనవరి 19 ప్రభాతవార్త:*



భక్త రామదాస్ కళాక్షేత్రంలో నెల నెలా వెన్నెల 90వ కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన సంచాలనాత్మక నాటిక సంకల్పం ప్రేక్షకులనుఆలోచింపజేసింది. విశాఖపట్నం జాస్మిన్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో సంకల్పం నాటికను అద్భుతంగా ప్రదర్శించారు. మహిళా పాత్రధారులతో ఆద్యాంతం ఈ నాటిక కొనసాగి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఉత్తమ రైతుగా ఎదిగి రైతే దేశానికి రాజని నిరూపించింది. వనం శ్రీముఖి శాస్త్రీయ నృత్య ప్రదర్శన ప్రేక్షకులను రంజింపజేసింది. తొలుత కీర్తిశేషులు శారదదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవి మారుత్ మాట్లాడుతూ కళలను ప్రోత్సహించాలని అన్నారు. ఎంతో శ్రమ కోర్చి కళారూపాలను తయారు చేస్తున్న కళాకారులను అభినందించారు. ప్రముఖ న్యాయవాది జిల్లా లక్ష్మీనారాయణ . తిరుమల చార్యులు వనం కృష్ణవేణి నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రమణ్య కుమార్ మూట మర్రి డాక్టర్ నాగబతిన్ రవి దేవేందర్ సదానందం లక్ష్మీనారాయణ. యాంకర్ మొగిలి గుణకర్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపార ప్రాంగణాన్ని పరిశీలించిన కమిషనర్

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 19 ప్రభాత వార్త*



మున్సిపల్ కమిషనర్ ఆదివారం రోటరీ నగర్ లోని వీధి వ్యాపారం ప్రాంగణాన్ని కమిషనర్ అభిషేక్ అగస్త్య, అసిస్టెంట్ కమిషనర్,టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి పర్యవేక్షించడం జరిగినది వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని ఉపయోగ అర్థం కొరకు సూచనలు ఇవ్వడం జరిగినది రోటరీ నగర్ పరిసరాల్లో రోడ్డుమీద అమ్ముతున్నటువంటి కూరగాయలు పండ్ల వ్యాపారులని రోడ్డు మీద అమ్మకుండా మరల మార్కెట్ ఓపెన్ చేసి అందులో అమ్మేలా చూడాలని అధికారులని ఆదేశించడం జరిగినది , అంతే ఇదే రోజు ఆ మార్కెట్ ని శుభ్రం చేయించడం జరిగినది.

## పువ్వాడ నగర్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

*రఘునాథపాలెం జనవరి 19 ప్రభాత వార్త*

మండల కేంద్రం లోని పువ్వాడ నగర్ గ్రామానికి చెందిన తుమ్మెట్ల లక్ష్మి గారికి అనారోగ్య నిమిత్తం ముఖ్యమంత్రి సహనిధి సీఎంఆర్ఎఫ్ కి ఆరోగ్య అవసరాల నిమిత్తం దరఖాస్తు చెయ్యగ 26,500 రూపాయలను మంజూరు చేసి ఆదివారం రఘునాథపాలెం మండల నాయకులు దిరిశాల వెంకటేశ్వరావు , భూక్యా బాలాజీ ,ధరావత్ రామ్మూర్తి పాల్గొని వారికి దిటిలీసీ చెక్కు ను అందించారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సిద్దిక్, నూతన ప్రసాద్లు తదితరులు పాల్గొన్నారు.






# ప్రజాసమస్యల పరిష్కారం కోసమే పల్లెపాదయాత్ర

**- సామాజిక కార్యకర్త కర్నె రవి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 19 :*

ప్రజాసమస్యల పరిష్కారం కోసమే పల్లె పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు సామాజిక కార్యకర్త కర్నె రవి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం తిర్లాపురం గ్రామం శ్రీసమ్మక్క-సారలమ్మ ఆలయం వద్ద పల్లె పాదయాత్రలో మాట్లాడారు. మణుగూరు మండల అభివృద్ధి, ప్రజాసమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలో పల్లె పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు, తన పాదయాత్రకు అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు మద్దతు తెలిపాయన్నారు. మణుగూరు-ఏటూరునాగారం ప్రధాన రహదారికి తక్షణమే మరమ్మత్తులు చేయాలని, అన్ని పంచాయతీల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని, రోడ్లు, డ్రైన్లు



ఏర్పాటుచేయాలని, బీటీపీఎస్ రైల్వేట్రాక్ వలన భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని, మణుగూరు ఏరియాలో కొత్త బొగ్గుగనులు ఏర్పాటుచేయాలని, సింగరేణి, బీటీపీఎస్‌లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తదితర డిమాండ్లతో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అన్ని గ్రామపంచాయతీల్లోని సమస్యలను రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు అందులో భాగంగానే పాదయాత్ర నిర్వహిస్తున్నానన్నారు. తొలుత పల్లెపాదయాత్ర ప్రారంభోత్సవం సందర్భంగా అఖిలపక్ష పార్టీలు, మహిళా సంఘాలు, ప్రజాసంఘాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిలపక్ష పార్టీలు, మహిళా సంఘాలు, ప్రజాసంఘాల నాయకులు పున్నం భిక్షపతి, వరలక్ష్మి, సోమేశ్వర్‌గౌడ్, గురిజాల గోపి, జీవీ, లింగంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టులకు రూ.5వేలు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలి

**- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డీజీఎం(ఈఅండ్ఎం)కు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 19 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీ వద్ద పనులు నిర్వహిస్తున్న హిందుస్థాన్ ఓవర్‌సీస్ ట్రేడ్ ప్రైవేటు క్రషర్స్ కంపెనీ కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి సంస్థ ప్రకటించిన లాభాలవాటా రూ.5వేలు వెంటనే చెల్లించాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో డీజీఎం(ఈఅండ్ఎం) వి.మదన్‌నాయక్‌కు ఆదివారం వినతిపత్రం అందజేశారు. సింగరేణి సంస్థ యాజమాన్యం వెంటనే స్పందించి కాంట్రాక్టు కార్మికులకు న్యాయంగా రావాల్సిన లాభాలవాటా రూ.5వేలు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆ యూనియన్ సెక్రెటరీ ఆదెర్ల సురేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆవుల నాగరాజు, గుంపెనపల్లి శ్రీనివాసరావు, మిట్టపల్లి వెంకటేశ్వర్లు, కె.అవినాష్, రాము, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండాయిగూడెంలో ఆర్వో ప్లాంటు నిర్మాణం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 19 :*



మణుగూరు మండలం రామానుజవరం గ్రామపంచాయతీ పరిధిలోని కొండాయిగూడెం గ్రామం హెల్త్‌సెంటర్ వద్ద సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఆర్వో ప్లాంటు నిర్మాణం చేయనున్నట్లు ఆ గ్రామ మాజీ సర్పంచ్ బాడిశ సతీష్ తెలిపారు. ఆయన ఆదివారం సింగరేణి అధికారులతో కలిసి ఆర్వో ప్లాంటు నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే ఆర్వో ప్లాంటు నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తైందని, త్వరలోనే గంటకు 225లీటర్ల సామర్థ్యం ఉన్న ఆర్వో ప్లాంటును నిర్మాణం చేయనున్నట్లు, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సింగరేణి సంస్థ చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు, గ్రామస్తులు సీతయ్య, నర్సయ్య, లతీఫ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు బెల్ట్, సర్టిఫికెట్ల అందజేత

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 19 :*




మణుగూరు జడ్పీ హైస్కూలులో బోధిధర్మ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు ఆదివారం బెల్ట్, గుర్తింపు సర్టిఫికెట్లను మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, సీఐ ఎస్.సతీష్‌కుమార్‌ల చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

*అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త, జనవరి19.*

మండల పరిధిలోని మల్లెలమడుగు హైస్కూల్ వ్యవస్థాపక ఉపాధ్యాయులు స్వర్గీయ తిప్పారెడ్డి నారాయణరెడ్డి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని మల్లెలమడుగు హైస్కూల్లో విద్యార్థులకు ఈ నెల 21వ తేదీన ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నేత్రాలయ ఐ కేర్ ఆప్టికల్స్ మణుగూరు వారి సహకారం తో నిర్వహించనున్నట్లు వారి కుమారుడు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు.ఈ వైద్య శిబిరం లో విద్యార్థులతో పాటు స్థానిక గ్రామస్థులు కూడ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవా లని ఆయన కోరారు. 21 వ తేదీన ఉదయం 10 గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని విజయ్ భాస్కర్ రెడ్డి తెలిపారు.

## జనార్దన్ రెడ్డి ని పరామర్శించిన తుళ్లూరి

*అశ్వాపురంటౌన్, ప్రభాతవార్త, జనవరి 19.*



మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన గూడూరి జనార్దన్ రెడ్డి కి గత కొన్ని రోజుల క్రితం బి జి కొత్తూరు గ్రామం వద్ద ఆక్సిడెంట్ అయ్యి చెయ్యి విరగడం తో జనార్దన్ రెడ్డి ఇంటికి వెళ్లివారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య. మొండికుంట మాజీ ఎంపీటీసీ కమటం నరేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తినేని వాసు, వేములపల్లి రమేష్,స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి

**సిఐ వెంకటేశ్వరరావు.**

*పినపాక ప్రభాతవార్త జనవరి 19.*




వాహనదారులు నిబంధనలు పాటించాలని ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాస ఉత్సవాలు 2025 లో భాగంగా ఇ బయ్యారం పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించడం జరిగింది.సి ఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇ బయ్యారం క్రాస్ రోడ్ నుంచి ఆటో స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ,డ్రంక్ అండ్ డ్రైవ్,సెల్ ఫోన్ డ్రైవింగ్,చిన్న పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇస్తే జరిగే ప్రమాదాల గురించి,వాటి కారణంగా తల్లిదండ్రులకు పడే శిక్షల సంబందించిన చట్టాల గురించి అవగాహన కల్పిస్తూ వివరించారు.వాహనదారులు రోడ్డు పై ప్రయాణాలు చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాలు తగ్గిపోతాయన్నారు. హెడ్ కానిస్టేబుల్ మాల్సూర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లోతు వాగు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

*అశ్వాపురంటౌన్, ప్రభాతవార్త, జనవరి 29.*



మండల పరిధిలోని తుమ్మలచెరువు గ్రామ పంచాయతీ సమీపంలో నిర్మించినటువంటి లోతు వాగు పనులను పరిశీలించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోతు వాగు పై బ్రిడ్జి నిర్మాణం లేకపోవడంతో గత కొన్ని సంవత్సరాలుగా గిరిజనులు వర్షాకాలం రాకపోకలు నిలిచిపోవడంతో అనేక ఇబ్బందులు పడ్డారని దానిలో భాగంగా సుమారు 2కోట్ల యాభై లక్షల రూపాయలతో నిధులు మంజూరు చేయడం జరిగిందని, వంతెన నిర్మాణం వేగవంతంగా పనులు నిర్మించాలని సంబంధిత గుత్తేదారుకు తెలియజేస్తూ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా పర్యవేక్షణ చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక సొసైటీ అధ్యక్షులు తుక్కాని మధుసూదన్ రెడ్డి,అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య,సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వత నరేష్, రాగం మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో సుందరకాండ పూర్ణహుతి

*భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త*

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న శ్రీ భద్రాచల సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో గత మూడు రోజులుగా ఇస్కాన్ అదిలాబాద్ ఆధ్వర్యంలో శ్రీమాన్ ప్రణవానంద ప్రభు గారి ప్రవచనం కార్యమాల్లో భాగం గా ఆదివారం సుందరకాండ హోమ పూర్ణహుతి కార్యక్రమం దిగ్విజయం గా వేదంపండితుల అద్వర్యం లో నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమం లో అనేక ప్రాంతాలనుండి అధిక సంఖ్యలో కృష్ణ భక్తులు పాల్గొన్నారు .హోమం లో గోపుజా కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పూర్ణహుతి అనంతరం అన్నప్రాసాదా వితరణ గావించారు. హరే కృష్ణ హరే రామ మంత్ర జపంతో భక్తులందరు తన్మయత్వం చెందారు. వైధిక సిబ్బంది అయిన మురళి , ఆస్థాన అధర్వణ వేద పండితులు అయిన మురళి కృష్ణమా చార్యులు పాల్గొన్నారు.

## ఓణిల అలంకరణ వేడుకల్లో పాల్గొన్న పాయం

*బూర్గంపహాడ్, జనవరి 19, ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండల పరిధిలోని పోలవరం గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు బట్టా విజయ్ గాంధీ సోదరుడు బట్టాహరికృష్ణ, సుమిత్ర కుమార్తె మోక్షత ఓణిల అలంకరణ వేడుకల్లో ఆదివారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించి, నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, నియోజకవర్గ నాయకులా మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# లెనిన్ శత వర్ధంతి సభను జయప్రదం చేయండి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఆదివారం కొమరారం గ్రంథాలయ సెంటర్లో లెనిన్ శత వర్ధంతి ముగింపు సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ ఇల్లందు డివిజన్ నాయకులు మాజీ ఎంపీటీసీ అజ్మీర బిచ్చ మాట్లాడుతూ మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ప్రపంచ విప్ల ఉద్యమ చరిత్రలను లెనిన్ రచనలు అధ్యయనం చేయాలని అన్నారు ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను దేశంలో వస్తున్న ప్రమాదాన్ని అధ్యయనం చేసి ప్రజలను విప్లవ ఉద్యమానికి సన్నద్ధులు చేయాలని కోరారు. 2025 జనవరి 21వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు, హైదరాబాదులో, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ సభను జయప్రదం చేయాలని కోరుతున్నాం , జనవరి 21 నాటికి మార్క్సిస్టు మహోపాధ్యాయులలో ఒకరైన కామ్రేడ్ లెనిన్ అమరుడై వంద సంవత్సరాలు నిండుతున్నదని, ఈ సందర్భంగా సంవత్సర కాలం పాటు 2024 జనవరి 21 నుండి 2025 జనవరి 21 వరకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆయన కృషిని తెలియజేయాలని, రచనలను అధ్యయనం చేయాలని సభలు,సమావేశా లు నిర్వహించాలని పిలుపునిచ్చిందని వారు తెలిపారు. జారిష్టు రష్యాలో సింబిర్క్స్ అనే పట్టణంలో ఉన్నత మధ్య తరగతి, విద్యాధిక కుటుంబంలో జన్మించాడని, ఆయన తండ్రి స్కూళ్ల ఇన్స్పెక్టర్గా పనిచేసేవారని, తల్లి విద్యావంతురాలని ఆయనకు ఒక అన్నయ్య, అక్కయ్య ఉన్నారని, వారి కుటుంబం గొప్ప సంస్కార వంతమైనదని వారు అన్నారు. రష్యాలో జారును హత్య చేయడానికి ప్రయత్నించారనే అభి యోగంతో లెనిన్ అన్నయ్యను జారు పోలీసులు అరెస్ట్ చేసి, కోర్టు విచారణ చేయించి ఉరితీసారని వారన్నారు. కామ్రేడ్ లెనిన్ కజానా యూనివర్సిటీలో న్యాయవిద్య అభ్యసిస్తుండగా,జారు పోలీసులు కామ్రేడ్ లెనిన్ కు తీవ్రవాద సంఘాలతో సంబంధాలు ఉన్నాయనే పేరు మీద, యూనివర్సిటీ నుండి ఆయనను రస్టి కేట్ చేశారని వారు అన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో పార్టీ, పి వై ఎల్, పి ఓ డబ్ల్యు, రైతు సంఘం, కూలి సంఘం మండల కొమరారం గ్రామ నాయకులు వాంకుడోత్ శంకర్.కోరం ముత్తక్క,యమున. తన కంసత్యం .ఎలుగు శాంతారావు, బాదాత్ రమేష్. మోడం తిరుపతి .కాంపాటి మహేష్. కాంపాటి సందీప్ భా బానోతు బాలు. ఇస్లావత్ కోటేష్ కుంజ సమ్మన్న భూక్య ఇరు , భదావత్ మంజ, భూక్య పాషా, మూడు రాములు, కాంపాటి వెంకటరత్నం. అలవాల కోటేష్. గూగుల్లోత్ ఈరు. భూక్యా రాంప్రసాద్, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## లెనిన్ వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లందు, జనవరి 19, ప్రభాతవార్త:

మార్క్సిస్ట్ నేత లెనిన్ శత వర్ధంతిని పురస్కరించుకొని కొమరారంలో ఆదివారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేత అజ్మీర బిచ్చ మాట్లాడుతూ ప్రపంచ విప్లవ ఉద్యమ చరిత్రలను, లెనిన్ రచనలను అధ్యయనం చేయాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను, దేశంలో విజృంభిస్తున్న ఫాసిజం ప్రమాదాన్ని అర్థం చేసుకొని ప్రజలను విప్లవ ఉద్యమానికి సన్నద్ధులను చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 21వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో లెనిన్ వర్ధంతి కార్యక్రమాన్ని రాష్ట్ర పార్టీ నిర్వహిస్తున్నదన్నారు. ఈ వర్ధంతి సభను విజయవంతం చేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాంకుడోత్ శంకర్, రమేష్, మోడెం తిరుపతి, కాంపాటి మహేష్, సందీప్, బాలు, కోటేష్, సమ్మయ్య, మూడు రాములు, వెంకటరత్నం, రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

## నేడు టేకులపల్లి లోజరిగే డ్రైవర్ల జిల్లా మహాసభను విజయవంతం చేయండి

టేకులపల్లి, ప్రభాతవార్త:




నేడు టేకులపల్లి మండలంలో జరిగే డ్రైవర్ల మహాసభను విజయవంతం చేయాలని టిఆటో మోటార్ వర్క యూనియన్, టియుసిఐ (అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, టేకులపల్లి ఏరియా కార్యదర్శి జర్పుల సుందర్ కోరారు. ఆదివారం కేటిసిలో బాడీ లారీల యార్డులో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఆటో, మోటార్, జీబు, క్యాబ్, టాటా మ్యాజిక్ డ్రైవర్ల కనీస వేతనాలు చట్టబద్ధహక్కుల కోసం ఈ ప్రథమ మహాసభ టేకులపల్లి సేవాలాల్ గుడి ఆవరణంలో జరుగుతుందని డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని భవిష్యత్తు పోరాట కర్తవ్యాలని రూపొందించుకుంటు నేడు టేకులపల్లి లో జరుగు మహాసభకు కదలి రావాలని డ్రైవర్లకు పిలుపునిచ్చారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో నాగభూషణం, అనిల్, శ్రీను, రాములు, నరేష్, వెంకటేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## .ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా....

## ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి, ప్రభాతవార్త:



ప్రజా సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని ఇల్లందు ఎమ్మెల్యే ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం టేకులపల్లి మండలంలోని సులానగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సులానగర్ గ్రామంలో సుమారు 70 కుటుంబాలను పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.....ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని, ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. బీఆర్ఎస్ పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బూటకపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు చెప్పిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లను క్రమబద్ధంగా అమలు చేస్తూ వస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు మాట్లాడు తూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. సొసైటీ డైరక్టర్ కుమ్మరి లావణ్య, దాస్యం కృష్ణమూర్తి,బానోత్ వెంకటేష్, బాణోత్ సుక్కో,దాస్యం శ్రీలత,మాజీ వార్డ్ మెంబర్ భానోత్ వీరు, అజ్మీర జాను లకావత్ లింభ్య కిమ్య, వీరభద్రం, లక్ష్మ,సకరు ,మాలోత్ మంగిలాల్,రామ్ కుమార్,దేవేందర్ ధరంసోత్ ఛత్రు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్,మండల అధ్యక్షులు భూక్యా దేవానాయక్ , అజ్మీర శివ,నాయకులు ఈది గణేష్, రెడ్డినాయక్, పోశాలు,లక్కినేని శ్యామ్, శివ,శివలాల్,ఉదయ్, ఉండేటి ప్రసాద్, బద్రు,నర్స య్య,రవి, సర్దార్,లకావత్ శివాలాల్ హనుమంతు,మధురెడ్డి,వీరభద్రమ్,మాజీ ప్రజా ప్రతినిధులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పద్మశాలీలు ఐక్యంగా ముందుకు సాగాలి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

పద్మశాలి కులస్తులు ఐక్యంగా ఉండి సమాజంలో అన్ని రంగాల్లో రాణించాలని పద్మశాలి కుల నాయకులు తెలిపారు. పట్టణంలోని చెరువు కట్ట సమీపంలో గల మామిడి తోటలో పద్మశాలి వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వనభోజనా కార్యక్రమంలో పద్మశాలి కుల బంధువులు పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయాలలో రాణించాలని కుల బంధువులు ఎన్నికలలో పోటీ చేస్తే మద్దతు తెలపాలన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు సహాయం చేసేందుకు ముందుంటామని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జూదురి రాజారామ్, రాజేశ్వరరావు, చంద్రయ్య, లక్ష్మణరావు, వెంకటరాజు, మాటేటి మధు, వరలక్ష్మి, మల్లేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు

## చెమట చుక్కలకు తర్ఫీదు అంశంపై అవగాహన సదస్సు


ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

చెమట చుక్కలకు తర్ఫీదు అనే అంశంపై వాల్మీకి గ్రూప్, సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఇల్లెందు ఏరియా జిఎం వీసం కృష్ణయ్య తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిఎం మాట్లాడుతూ వాల్మీకి గ్రూప్, సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సింగరేణి రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, సింగరేణి ప్రభావిత పిల్లలకు వృత్తి పురోగతి, విదేశీ విద్య అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు రెగ్యులర్, ఔట్సోర్సింగ్,ప్రభావిత ప్రాంత పిల్లలకు విదేశీ విద్య అవకాశాలు, వృత్తి పురోగతి తదితర అంశాలపై" చెమట చుక్కలకు తర్ఫీదు" అనే అవగాహన కార్యక్రమాన్ని వాల్మీకి గ్రూపు, హైదరాబాద్ వారిచే సింగరేణి సంస్థ అన్ని ఏరియాలలో జనవరి 27న నిర్వహించబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని సింగరేణి కార్మికులందరూ ఉపయోగించుకోవాలని అలాగే ఇల్లందు ఏరియాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహణ స్థలం, తేదీ, సమయం తదుపరి ప్రకటనలలో తెలియజేస్తామన్నారు.

## తోట రమేష్ కు ఎమ్మెల్యే నివాళి..

ఇల్లందు, జనవరి 19, ప్రభాతవార్త:

పట్టణంలోని 6వ, వార్డు కౌన్సిలర్ తోట లలిత శారద భర్త తోట రమేష్ అకాల మరణాన్ని చింతిస్తూ ఆదివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య



నివాళులర్పించారు. రమేష్ మరణానికి సంతాపం తెలియజేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, పత్తి స్వప్న, కమల్ కోరి, శంకర్, శ్రీను, కొప్పుల సమ్మయ్య, వాజిద్ తదితరులు ఉన్నారు.

## సింగరేణి కార్మికుల శ్రేయస్సే ఐఎన్టీయూసీ ధ్యేయం



సత్తుపల్లి జనవరి 19 ప్రభాత వా ర్త

సింగరేణి కార్మికుల శ్రేయస్ కోసం ఐఎన్టీయూసీ యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ అన్నారు. సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఐఎన్టీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ , విజయ్ కుమార్ ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర కమిటీ నాయకులు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ పాల్గొని వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా , ఉద్యోగుల పిల్లల డిపెండెంట్ ఉద్యోగ వయోపరిమితి 35 సంవత్సరముల నుండి 40 సంవత్సరం వరకు సాధించామని , ప్రైవేట్ ఓబీ రిమూవల్ కంపెనీలలో స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు , సింగరేణిలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు పండుగ అడ్వాన్స్ ఇప్పించామని , నూతనంగా జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు లీవ్స్ ఇప్పించామని , అప్రెంటిస్ ట్రైనింగ్ ఉద్యోగులకు ఎక్కడి వారికి అక్కడే ట్రైనింగ్ ఇచ్చే విధంగా యాజమాన్యాన్ని ఒప్పించామని తెలియజేశారు. ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల , ఉద్యోగుల అలవెన్స్ లపై ఆదాయ పన్ను రద్దు చేపించే విధంగా పనిచేస్తుందని తెలియజేశారు.ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సంస్థ పరిరక్షణ , ఉద్యోగుల సంక్షేమం , ఉద్యోగుల నూతన హక్కుల సాధనలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్ , మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ , , రావి నాగేశ్వరరావు , పోశం శ్రీనివాస్ , కొమురయ్య , ప్రసన్న, రామారావు బాలాజీ నాగేశ్వరరావు ,చెన్నకేశవరావు,, సీతారాం, కోటి ,దావూద్,పొట్టి కిరణ్, రెడ్డి, రాజు శ్రీధర్, బాలకృష్ణ ,సురేష్, మురళి, భాష ,శ్రీనివాస్ వెంకటేశ్వర్లు, లక్ష్మణరావు, శ్రీనివాస్ , నజీర్, మోహన్ ,మహేష్, యాకూబ్, రాము ,షరీఫ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవా నిర్వాహకుడిని బంధించిన గ్రామస్థులు

తల్లాడ, జనవరి 19, ప్రభాతవార్త

మండల పరిధిలోని పినపాక గ్రామంలో అసైన్డ్ భూములకు పట్టా ఇప్పిస్తానని చెప్పి ఒక్కొక్కరి నుండి రూ. 15 వేలు వసూలు చేస్తూ ఆన్‌లైన్ చేస్తుండగా గ్రామస్థులు పట్టుకుని నిర్భందించారు. గ్రామస్థుల కథనం ప్రకారం.. తల్లాడకు చెందిన మీ సేవా నిర్వాహకుడు నాగబాబు ఆదివారం పినపాకలో కాంపాటి జమలయ్య ఇంట్లో 30 మందికి చెందిన లబ్దిదారుల ఆన్‌లైన్ చేస్తుండగా గ్రామంలో మాకు తెలియకుండా ఆన్‌లైన్ చేయడమేమిటని ప్రశ్నించగా రెవెన్యూ సిబ్బంది రమేష్ తీసుకువచ్చారని సమాధానం చెప్పగా పినపాకలో మీ సేవ ఉండగా నువ్వేందుకు వచ్చావని ప్రశ్నించారు. దీంతో గ్రామస్థులు ఎవరినడిగి ఆన్‌లైన్ చేస్తున్నావని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి సాయంత్రం పోలీస్‌లకు అప్పగించి, స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్‌కు, సిపికు, స్థానిక శాసనసభ్యురాలికి ఫిర్యాదు చేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, కాంగ్రెస్ నాయకులు గుర్రం శ్రీనివాసరావు తెలిపారు.ఏకపక్షంగా ఆన్‌లైన్ ప్రక్రియ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

## రైతు భరోసా సర్వే



తల్లాడ, జనవరి 19, ప్రభాతవార్త

రైతు భరోసా సర్వే కార్యక్రమాన్ని ఆదివారం అన్నారుగూడెం గ్రామంలో ఏఓ ఎండి. తాజుద్దీన్ పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రైతు భరోసా కార్యక్రమంలో రియల్ ఎస్టేట్, నాలా కన్వర్షన్ క్వారీలకు రైతు భరోసా రద్దు చేసిన నేపథ్యంలో భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, ఏఈఓ హసీనా తదితరులు పాల్గొన్నారు.

## పేదలపై రెవెన్యూ, పోలీస్ అధికారుల తీరు బాధాకరం




దమ్మపేట, జనవరి 19 ప్రభాతవార్త:

నిరుపయోగంగా ఉన్న డబుల్‌బెడ్‌రూమ్ స్థలంలో గుడారాలు వేసుకున్న నిరుపేదలపై విచక్షణా రహితంగా రెవెన్యూ, పోలీస్ అధికారులు దాడులు నిర్వహించడం దుర్మార్గమైన చర్య అని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకులు అమర్లపూడి రాము పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇన్నేళ్ళుగా నిరుపయోగంగా ఉన్న డబుల్‌బెడ్‌రూమ్ స్థలాలను పట్టించుకోని అధికారులు అక్కడ పేదలు నివాసం ఏర్పాటు చేసుకోవడంతో గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. దౌర్జన్యంగా వారి నివాసాలను తొలగించడమే కాకుండా అడ్డుకున్న వారిపై అక్రమంగా పోలీస్‌లు కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇప్పుడైనా వెంటనే నిరుపేదలకు స్థలాలతో పాటు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు తోడెం దుర్గమ్మ, పండూరి వీరబాబు, అనిల్ కుమార్, జగదీష్, శంకర్, గంగాధర నాగమణి, ముక్తేశ్వరి, నాగవల్లి, సుజాత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ క్యాలెండర్ ఆవిష్కరించిన జారె



దమ్మపేట, జనవరి 19 ప్రభాతవార్త:

ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర క్యాలెండర్‌ను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆవిష్కరించడం జరిగింది. ఆదివారం మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జారె క్యాలెండర్ ఆవిష్కరించి పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ సమాజంలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. అనంతరం దమ్మపేటలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో క్యాలెండర్ ఆవిష్కరించి పలువురు ఆర్యవైశ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘ ప్రెసిడెంట్ మండవల్లి సురేష్, జిల్లా ఆర్యవైశ్య ట్రెజరర్ తాత శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ దారా ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు అక్కం సత్తిబాబు, చారుగుండ్ల ప్రదీప్, అడపా సాయి తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి యువకుని ఆత్మహత్య

మధిర జనవరి 19 ప్రభాతవార్త



మధిర రైల్వే స్టేషన్ సమీపంలో గల పాత రైల్వే గేటు వద్ద ట్రాక్ 528/3032 దిగువ మెయిన్ లైన్ రైలు పట్టాలపై వెళుతున్న గుర్తుతెలియని రైలు బండి కింద పడి కొనిజర్ల మండలం లాలాపురం గ్రామానికి చెందిన నల్లపోతు రాజశేఖర్ రెడ్డి (32) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతను తన అత్తగారింటికి ఎన్టీఆర్ జిల్లా జయంతి గ్రామానికి వెళ్లి అక్కడ అక్కడ జరిగిన చిన్న వివాదంతో మనస్థాపానికి గురై తిరిగి లాలాపురం వెళుతూ మధిరలో ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న జి ఆర్ పి హెచ్ సి వేణుగోపాల్ రెడ్డి సంఘటన సాధన చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని స్వచ్ఛంద సేవకుడు ఆర్ కె ఫౌండేషన్ బాధ్యుడు రామకృష్ణ సహకారంతో మధిర ప్రభుత్వ ఆసుపత్రి మార్చరి నందు భద్రపరచడం జరిగినట్లు హెచ్ సి తెలిపారు. ఇట్టి కేసును ఖమ్మం జి.ఆర్.పి. ఎస్ ఐ పి. భాస్కర రావు నమోదు చేయగా మధిర జి. ఆర్. పి. అవుట్ పోస్ట్, ఇన్చార్జ్ ఎస్. వేణుగోపాల్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.




## ప్రమాద బాధితున్ని వైద్యశాలకు తరలించిన ఎమ్మెల్యే



దమ్మపేట, జనవరి 19 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాద బాధితున్ని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తన వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత వ్యం చాటుకున్నారు. ఆదివారం మండలంలోని కొమ్ముగూడెం గ్రామ రహదారి మూల మలుపులో మోటర్ సైకిల్ అదుపుతప్పి మొద్దులగూడెంకు చెందిన తోకల శ్యామ్ గాయాలతో కిందపడి ఉన్నారు. అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే జారె తక్షణం స్పందించి తన వాహనంలో వారి వ్యక్తిగత గన్‌మెన్‌ల సహాయంతో సమయానికి ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చూశారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి




దమ్మపేట, జనవరి 19 ప్రభాతవార్త:

ఈనెల 25 నుండి 28 వరకూ సంగారెడ్డిలో జరుగు సిపిఎం 4వ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు దొడ్డ లక్ష్మినారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని మొద్దులగూడెంలో మహాసభలకు సంబంధించిన పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో పాలకులు మారుతున్నప్పటికి రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, కష్టజీవుల సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. పేద, మద్య తరగతి వారి ఆదాయాలు పెరగక పెరుగుతున్న ధరలతో బ్రతుకులు బారం అవుతున్నాయన్నారు. ఈ మహాసభల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగిన ఉద్యమాల లోటు పాట్లను సమీక్షించుకొని రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలకు పదును పెట్టడానికి ఈ సభలులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్, మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, కొలికపోగు శ్రీనివాసరావు, నభీ తదితరులు పాల్గొన్నారు.

## చివరి భూములకు సాగునీరు అందించాలి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 19 ప్రభాతవార్త

కోదాడ నియోజకవర్గంలోని మోతె, మునగాల, నడిగూడెం చివరి భూములకు సాగునీరు అందించి పంట పొలాలను కాపాడాలని పలువురు రైతులు ఆదివారం హు జూర్‌నగర్ పర్యటనకు వచ్చిన భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిప త్రం అందించారు. 22ఎల్, 36 ఎల్ కెనాల్ ద్వారా మోతె, మునగాల, నడిగూడెం మండలాలకు 20 పిల్ల కాలువలు దాటుకొని ఎస్‌ఆర్‌ఎస్పీ ద్వారా సాగునీరు రావాల్సి ఉండగా నీరందక రైతులు ఇబ్బందులు పడుతునా న్నమని అన్నారు. ఈ విషయంలో రామచంద్రాపురం గ్రామంవద్ద మూసీ బ్యాక్‌వాటర్ నుంచి ఎస్‌ఆర్‌ఎస్పీ మెయిన్ కెనాల్ అడవెంల తిమ్మాపురం గ్రామం వరకు 4 కిలోమీటర్ల పంపింగ్ చేస్తే మోతె, మునగాల, నడిగూడెం మండలాలతోపాటు చివ్వెంల, ఆత్మకూర్, పెన్‌పహాడ్ మండలాల రైతుల వ్యవసాయ భూములకు నీరంది పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతు సంక్షేమ పథకా లు, లిఫ్ట్‌లు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

# గ్రామ సభలో పథకాల వివరాలు వివరించండి

## రెండు రోజులపాటు ప్రత్యేక గ్రామసభలు

*కారేపల్లి జనవరి 19 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుండి ప్రారంభించనున్న సంక్షేమ పథకాలకు సంబంధించి నిర్వహించే గ్రామ సభల్లో పథకాల వివరాలను తెలియపరచాలని మండల స్పెషల్ అధికారి గంగాధర్ అన్నారు ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం గ్రామసభల నిర్వహణపై మండల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో జి సురేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రత్యేక అధికారి మాట్లాడుతూ జిల్లా



కలెక్టర్ఆదేశములు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డు పథకాలు" అమలు చేయుట పై గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు ప్రతి పంచాయతీలో ఈ నెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. గ్రామస్థాయి అధికారులు గ్రామసభకు హాజరై గ్రామపంచాయతీకి సంబందించిన పూర్తి నివేదికలను గ్రామసభలలో పొందుపరచాలన్నారు. ప్రజల ముందు ఉంచి అర్హతకలిగిన లబ్దిదారులను ఎంపిక చేయుటకు గాను గ్రామసభలు ఏర్పాటు చేయడం అయిందన్నారు. నిర్థారించబడిన గ్రామసభలను తేదీల వారీగా గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీల సమక్షంలో, నిర్వహిస్తారన్నారు. కోఆర్డినేషన్ డిపార్ట్మెంట్ల సమక్షంలో గ్రామసభలు నిర్వహించి సంబంధిత గ్రామసభ నివేదికను మండల పరిషత్ కార్యాలయము నందు సమర్పించవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి సురేందర్ ఎమ్మార్వో సంపత్ కుమార్ మండల వ్యవసాయ అధికారి బట్టు శంకర్ కారేపల్లి ఎస్సై ఎన్ రాజారాం ఆర్ఐ గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడలే ప్రధానం-యువత చెడు వ్యసనాల జోలికి వెళ్లొద్దు

*కారేపల్లి జనవరి 19 ప్రభాతవార్త*

నేటి జీవన విధానంలో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు ప్రధానమని కారేపల్లి ఎస్సై ఎన్ రాజారామన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారంఅంబేద్కర్ యువజన సంఘం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో.. జరిగిన ఫైనల్ మ్యాచ్లో కారేపల్లి అంబేద్కర్ నగర్ యూత్, ప్రథమ స్థానం పొందింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా ఉండాలన్నారు. నేడు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులు జాతీయ క్రీడల్లో రాణిస్తూ మంచి ప్రతిభ కనపరుస్తున్నానన్నారు. తమకున్న అవకాశాలను వనరులను వినియోగించుకొని క్రీడలపై ఆసక్తి కనపరచాలన్నారు. కారేపల్లి లో యువత సంక్షేమం కోసం పోలీస్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో



ప్రత్యేక జిమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మార్నింగ్ సంబంధించి ప్రత్యేక ట్రాకు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రసవత్తరంగా ముగిసిన ఫైనల్ మ్యాచ్ గత కొన్ని రోజులుగా జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ ముగింపు ప్రక్రియలో ఫైనల్ మ్యాచ్ రసవత్తరంగా సాగింది. ఫైనల్ మ్యాచ్లో అంబేద్కర్ యూత్ జట్టు కారేపల్లి ఏ జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన అంబేద్కర్ యూత్ జట్టు నిర్ణీత 8 ఓవర్లలో 49 పరుగులు చేసింది. 50 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కారేపల్లి ఏ జట్టు 8 ఓవర్లో బౌలర్ సిహెచ్ రవీందర్ మొదటి ,రెండవ బంతులకు రెండు వికెట్లు తీయగా, కారేపల్లి ఏ జట్టు అప్పటికే 8 వికెట్లు కోల్పోయింది. నాలుగు బంతుల్లో నాలుగు పరుగులు చేయాల్సి ఉండగా, నిర్ణీత సమయానికి బ్యాట్స్మెన్ మైదానంలోకి రాకపోవడంతో ఎంపైర్లు..46 పరుగుల వద్ద ఆల్ అవుట్గా ప్రకటించి, కారేపల్లి అంబేద్కర్ యూత్ జట్టు గెలిచినట్లు ప్రకటించారు. దీంతో టోర్నమెంట్ విజేతగా కారేపల్లి అంబేద్కర్ నగర్ యూత్ జట్టు నిలిచింది. రన్నర్పుగా కారేపల్లి ఏ జట్టు నిలిచింది. ఉదయం కారేపల్లి పోలీస్ మండల ప్రెస్ క్లబ్ జట్ల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు ఈ మ్యాచ్లో మండల ప్రెస్ క్లబ్ విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు కొండపల్లి వెంకటేశ్వర్లు పి శ్రీనివాసరావు సిహెచ్ ప్రవీణ్ నరేష్ కళ్యాణ్ కొత్తూరు శ్రీనివాస్ నాగరాజు పాల్గొన్నారు.

# వైరా బోడేపూడి వైద్యశిబిరం విజయవంతం

*వైరా, జనవరి19,ప్రభాతవార్త:*

బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నెలమూడో ఆదివారం స్థానికి సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే వైద్యశిబిరాన్ని ఆదివారం 115వ నెల విజయవంతంగా నిర్వహించారు. బోడేపూడి వైద్యశిబిరం ద్వారా గత 115 నెలలుగా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను రూ.100లకు అందిస్తున్నారు. ఈ వైద్యశిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ జట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించారు. ఖమ్మం శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ వైద్య బృందం విక్రమ్సింగ్, శ్రీకాంత్, ప్రశాంత్, పాషా



ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. 115 నెలలుగా బోడేపూడి వైద్యశిబిరం డాక్టర్ల బృందం క్రమం తప్పకుండా హాజరుకావడం, వాలంటీర్లు నిబద్ధతతో పనిచేయడం వలన విజయవంతంగా ముందుకు సాగుతూ వేలాది మంది పేద ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని అన్నారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని, చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు గుండె, శ్వాసకోశ అనారోగ్య లక్షణాలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్యశిబిరం వాలంటీర్లు సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్రావు, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, కొంగర సుధాకర్, యనమద్ది రామకృష్ణ, పాసంగుపాటి చలపతిరావు, కంభంపాటి సత్యనారాయణ, ఐలూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 21 నుండి గ్రామ సభలు...

### ఎంపీడీవో జి.రవీందర్

కామేపల్లి, జనవరి 19 ప్రభాతవార్త: కామేపల్లి మండలంలో ఈ నెల 21 నుండి 23 వరకు గ్రామ సభలను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జి.రవీందర్ ఆదివారం తెలిపారు. సభలలో ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలకు ధరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అన్నారు. అర్హులైన వారు ఆయా పథకాలకు గ్రామ సభలలో ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు గ్రామ సభలు కొనసాగుతాయని తెలిపారు. ఈ నెల 21న కొమ్మినేపల్లి, తాళ్ళగూడెం, రామకృష్ణాపురం, మద్దులపల్లి, కెప్టెన్బంజర, రుక్కితండా, పాత లింగాల పంచాయితీలో, 22న కొత్త లింగాల, టేకులతండా, కామేపల్లి, భాసిత్నగర్, బర్లగూడెం, గోవింద్రాల, ముచ్చర్ల, 23న పొన్నెకల్లు, పింజరమడుగు, ఊట్కూరు, జోగ్గూడెం, లాల్యతండా, జగన్నాథ్తండా, నెమలిపురి, గరిడేపల్లి, జాస్తిపల్లి, సాతానిగూడెం



వంచాయితీలలో కలెక్టర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ 4పథకాలపై గ్రామ స బ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ గ్రామ సభలను విజయవంతం చేయాలని కోరారు. గ్రామ సభలకు గ్రామస్థాయి అధికారులంతా విధిగా హాజరు కావాలన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రారంభానికి రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



*కారేపల్లి జనవరి 19 ప్రభాతవార్త:*

సింగరేణి మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శ్రీ గోవిందమాంబ సమేత బ్రహ్మంగారి విగ్రహాలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టలు ఉన్నాయని ఈ ప్రతిష్టా మహోత్సవానికి వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా రావాలని దేవాలయ నిర్వాహ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆదివారం కొత్తగూడెంలోని ఎమ్మెల్యే స్వగృహంలో బ్రహ్మంగారి దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు తుమ్మోజు రామ్మూర్తి, వేములరి కోటాచారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రారంభ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి తప్పక వచ్చి ప్రత్యేక పూజలలో పాల్గొంటానన్నారు. స్వామి వారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. మార్చి2న విగ్రహ ప్రతిష్టలతో పాటు ధ్వజస్తంభ ప్రతి ష్ట మార్చి 2వ తేదీన సింగరేణి మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్టలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టలు ఉన్నాయని ఈ కార్యక్రమానికి భక్తులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి కరుణ కటాక్షాలు పొందాలని నిర్వాహకులు సూచించారు. కులమతాలకతీతంగా దేవాలయ నిర్మాణం జరిగిందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకొని దేవాలయ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలోజు రామాచారి. కల్లూరి నాగాచారి, గుండోజు బ్రహ్మచారి, సంగు నాగేశ్వరరావు, మోడేపల్లి వాసుదేవాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

*కారేపల్లి జనవరి 19 ప్రభాతవార్త:*

ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సింగరేణి ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. ఫిబ్రవరి 16వ తేదివరకు ఆన్కలైన్ దరఖాస్తులు సమర్పించవచ్చునన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గల 23 ఏకలవ్య పాఠశాలలలో 1380 ఖాళీలకు ఆన్కలైన్ దరఖాస్తులు స్వీకరించి ప్రవేశ పరీక్ష నిర్వహించి దానిలో వచ్చిన మార్కులు ఆధారంగా రిజర్వేషన్ పాటిస్తూ విద్యార్థుల ఎంపిక జరుగుతుందన్నారు. దరఖాస్తులను టీఎస్ఈఎంఆర్ఎస్.తెలంగాణ.జీవోవీ.ఇన్ చేసుకోవచ్చునన్నారు. గిరిజన, తల్లిదండ్రులు లేని, దివ్యాంగ్కులైన తల్లిదండ్రులు గల విద్యార్థులు ఐదవ తరగతి చదివి ఉండి మార్చి 2025 నాటికి 10 నుంచి 13 ఏండ్ల లోపు వయస్సు ఉండి ఉండాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం పట్టణ ప్రాంతం రూ.2లక్షలు, గ్రామీణ ప్రాంతం వారి ఆధాయం రూ. 1.50 లక్షలు లోపు ఉండాలన్నారు. మార్చి 16 న ప్రవేశపరీక్ష ఉంటుందని తెలిపారు. పరీక్షా రుసుం రూ.100 ఉంటుందని తెలిపారు. సింగరేణి ఏకలవ్య స్కూల్ 6వ తరగతిలో 30 మందికి బాలికలకు, 30 మంది బాలురకు ఖాళీలు ఉన్నాయన్నారు. ఆసక్తిగల వారు ఆన్కలైన్ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

# భూమి లేని నిరుపేద లందరికీ కూలి బందు ఇవ్వాలి

## భూమి లేని పేదలను గ్రామసభల ద్వారా గుర్తించాలి.



సత్తుపల్లి జనవరి 19 ప్రభాత వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకూలి బంధు పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి 12,000 వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భూమిలేని పేదలను కూలీలను గుర్తించటానికి గ్రామ సభలు ఏర్పాటు చేయాలని గ్రామ సభల్లో భూమిలేని వ్యవసాయ కూలీలను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాన్ని అమలు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ఉపాధి హామీ పని కార్డుకు కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనిచేయాలని లింకు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇంకా రాష్ట్రంలో 30 నుండి 40 శాతం మందికి ఉపాధి హామీ కార్డులు లేవని ఉపాధి హామీ కార్డుకు బందుకు లింకు పెట్టడం ద్వారా అనేకమంది భూమిలేని నిరుపేద కూలీలు తీవ్రంగా నష్టపోతారని దండు ఆదినారాయణ వివరించారు. భూమిలేని కూలీలను గుర్తించడానికి ప్రతి గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేయడం ద్వారా కూలీలను గుర్తించిన ప్రతి కుటుంబానికి రూ12,000 లు ఇవ్వాలని దండు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు. ఐదు నుండి పది ఎకరాలు ఉన్నవారికి సైతం ఉపాధి హామీ కార్డులు ఉన్నాయని వ్యవసాయ పనులు పూర్తయిన తర్వాత వారు కూడా ఉపాధి హామీ పనికి పోతున్నారని కాబట్టి ఉపాధి హామీ కార్డుకు దీన్ని లింకు చేయవద్దని దండువిజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వివిధప్రాంతాల్లో ఇంకా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలు వేలాది మంది ఉన్నారని పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం అమలు కావడం లేదని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని పట్టణ ప్రాంతాల్లో సైతం వ్యవసాయ కూలీలను వార్డుల వారీగా గ్రామసభ నిర్వహించి భూమి లేని వ్యవసాయకూలీలను గుర్తించి వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూలి బందు పథకం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి కూలి బందు పథకం విధివిధానాలపై వ్యవసాయ కూలీ సంఘాల ప్రతినిధులతో చర్చించి విధివిధానాలను ఖరారు చేయాలని తద్వారా భూమి లేని కూలీలను గుర్తించి వారందరికీ కూలి బంద్ పథకం ద్వారా 12 వేల రూపాయలు ఇచ్చి కూలీలు ఆదుకోవాలని దండు ఆదినారాయణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాలకుర్తి వీర వీరయ్య రాజశేఖర్ నరసింహారావు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# సత్తుపల్లి లో వేమన జయంతి వేడుకలు



సత్తుపల్లి జనవరి 19 ప్రభాతవార్త

ప్రజాకవి, సంఘ సంస్కర్త యోగి వేమన జయంతి వేడుకలు ఆదివారం సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయంలో ఘనంగా జరిగాయి. వేమన జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో పుష్ప మాలాలంకరణ చేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వేమన శతక పద్య పఠన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసినారు. సృజన నిర్వాహకులు మధుసూదన రాజు, రామకృష్ణ మాట్లాడుతూ వేమన పద్యం తెలియని వారు సమాజంలో లేరంటే అతిశయోక్తి కాదన్నారు. వేమన పద్యాలు జీవిత సత్యాలు, సువర్ణాక్షరాలుగానే కాక అనేక జీవిత సమస్యలకు పరిష్కార మార్గాలను చూపుతున్నాయన్నారు. పద్యాలను నేర్చుకోవడం వలన నైతిక, మానవీయ విలువలు, జ్ఞాపక శక్తి పెంపొందిస్థాయని అన్నారు. విద్యార్థి దశనుండి వేమన పద్యాలు చదవడం, రాయడం నేర్చుకోవాలని కోవాలని సూచించారు. ఈ దిశగా కృషి చేస్తున్న విశ్వశాంతి పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందించారు. ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే వేమన జయంతిని నిర్వహించాలని సమావేశంలో ప్రభుత్వానికి రామకృష్ణ మధుసూదన్ రాజు సూచించారు. పద్య పఠన విజేతలకు బహుమతులు అందచేసారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ళ సత్యనారాయణ, ఉపాధ్యాయులు శైలజ, మణి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి దాతలు విరాళం



సత్తుపల్లి జనవరి 19 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురి ఏడవ వీధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి పలువురు దాతలు ముందుకు వచ్చి వారికి తోసిన ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీకి అందజేస్తున్నారు. వచ్చే నెలలో దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం చేయటానికి ఆలయ కమిటీ కృత నిశ్చయంతో ఉండటంతో ఆలయ నిర్మాణం మరింత వేగవంతంగా జరుగుతుంది. ఆలయానికి పలువురు భక్తులు వచ్చి దర్శనం చేసుకుంటూ తమ వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్నారు. వారిలో మండలంలో గౌరిగూడెం గ్రామానికి చెందిన భీమిరెడ్డి రవీందర్ రెడ్డి (ఎంపీడీవో దమ్మ పేట) సతీమణి విజయ కుమారుడు నిశాంత్ సాయి రెడ్డి కుటుంబీకులు ఆలయ కమిటీకి రూ 10,116 ఆదివారం అందజేశారు. వీరితో పాటుగా కోటగిరి సుధాకర్ బాబు సతీమణి శైలజ కుమారులు చరణ్ తేజ్ సాయి వేదిత హన్సిక కుటుంబ సభ్యులు రూ25,116 లు ఆలయ నిర్వాహకులకు అందజేయడం జరిగింది. అదే విధంగా జలగం వెంగళరావ ఓసి లో సర్వేయర్ గా పనిచేస్తున్న కసిగంటి బాలకృష్ణ రాధిక దంపతులు తల్లిదండ్రులు రాజేశ్వరరావు పార్వతుల జ్ఞాపకార్థం రూ 32,116 లు పంచలోహ ఆభరణం కు అయ్యే ఖర్చుకు గాను ముందుగా రూ5,116 లు ఆలయ నిర్మాణానికి కమిటీకి అందజేయడం జరిగింది. వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చిన దాతలకు ఆలయ నిర్మాణం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ట్రస్ట్ చైర్మన్ వందనపు సత్యనారాయణ ఆలయ నిర్వహణ బాధ్యులు ద్రోణం రాజు రామకృష్ణ శర్మ ప్రధాన కార్యదర్శి ఉప్పల్ వెంకటేశ్వరరావు వ్యవస్థాపక అధ్యక్షులు రాగాల చంద్రారెడ్డి చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ దాతల కుటుంబాలను వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని వారికి స్వామివారి శేష వస్త్రాలతో ఆలయ కమిటీ ఘనంగా సత్కరించడం జరిగింది.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణి



ప్రకల్లూరు, జనవరి 19, ప్రభాతవార్త

కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో కల్లూరు మండలంలోని లబ్దిదారులకు ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ దోమ ఆనంద్‌బాబు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం రైతులకు ఉపయోగపడే యంత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, భాగం ప్రభాకర్, ఏనుగు సత్యంబాబు, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు, సత్తుపల్లి నియోజకవర్గ సేవాలాల్ అధ్యక్షులు పాపబత్తిని నగేష్, యాసా శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి దామాల రాజు, పరిమి భరత్, వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, యాకుబ్ అలీ, జంగం నరసింహారావు పాల్గొన్నారు.

## భూక్య మాంగాణికు నివాళులర్పించిన మట్టా దయానంద్



ప్రకల్లూరు, జనవరి 19, ప్రభాతవార్త

కల్లూరు మండలం, గన్యాతండాకు చెందిన కీ.శే. భూక్య మాంగాణి దశదిన కర్మకు ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ హాజరై ఆమె చిత్రపటానికి పూలు వేసి, ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు బాధ్యత.. మన అందరి బాధ్యత...



పెనుబల్లి, జనవరి 19, ప్రభాతవార్త

రోడ్డు బాధ్యత.. మన అందరి బాధ్యత.. అని ఎంవిఐ విజయశాంతి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు - 2025లో భాగంగా కల్లూరు చెక్‌పోస్ట్ (ముత్తగూడెం) వద్ద ఆదివారం డ్రైవర్ సోదరులకు ముఖ్యంగా హెవీ డ్రైవర్లకు ట్రాఫిక్ సిగ్నల్స్, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించి, రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనాలు రోడ్డుపై నడిపేటప్పుడు సరైన డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనం యొక్క వ్యాలిడ్ ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ తదితర డాక్యుమెంట్లు (జిరాక్స్ కాపీలు) వాహనంలో ఉంచాలని సూచించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపరాదని, మూల మలుపులో, ఓవర్ టేకింగ్ చేసేటప్పుడు అత్యంత జాగ్రత్తగా వాహనం నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వి.నిశ్చల, ఓఎస్. సీతారాములు, డిబిపి సాహిల్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మట్టా దయానంద్

ప్రకల్లూరు, జనవరి 19, ప్రభాతవార్త

కల్లూరు మండలం, పేరువంచ గ్రామానికి చెందిన బండి మురళి, నాగేశ్వరిల కుమార్తెల ఓణీల అలంకరణ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ హాజరై చి॥ హర్షిత, చి॥ హరిణిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 21నుంచి జరిగే గ్రామసభలను జయప్రదం చేయండి

***నేలకొండపల్లి, జనవరి 19 (ప్రభాతవార్త):***
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, రేషన్‌కార్డులు ఇందిరమ్మ పథకాలలో భాగంగా ఈ నెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, అలాగే, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు గ్రామ పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించి నివేదికను మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య గ్రామసభల షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈ నెల 21వ తేదీన



ఆచార్లగూడెం, చెన్నారం, అమ్మగూడెం, మూటాపురం, బుద్దారం, గువ్వలగూడెం, అనాసాగారం, అజయ్‌తండా, భైరవునిపల్లి, కొత్తకొత్తూరు, నాచేపల్లి, కట్టుకాచారం, కొంగర గ్రామాలలో గ్రామసభలు జరుగుతాయని ఎంపిడివో యం.యర్రయ్య చెప్పారు. అలాగే, 22వ తేదీన ఆరెగూడెం, బోదులబండ, శంకరగిరితండా, రామచంద్రాపురం, తిరుమలాపురం తండా, కోనాయిగూడెం, కొరట్లగూడెం, రాజారాంపేట, అప్పలనర్సింహపురం, మంగాపురంతండా, 23వ తేదీన మంగ్రాజుపల్లి, సుర్దేపల్లి, రాజేశ్వరపురం, పైనంపల్లి, ముజ్జుగూడెం, నేలకొండపల్లి, చెరువుమాధారం, సదాశివపురం, రాయగూడెం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఆయా

గ్రామాలలో జరిగే గ్రామసభలకు ప్రత్యేక అధికారులుగా ఎంపివో సిహెచ్ శివ, మండల వ్యవసాయ అధికారి యం.రాధ, ఎన్ఎస్‌పి డిఈ మన్మధరావు, యంపిడివో యం.యర్రయ్య, డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ ఇమాన్, షేక్.ఖలీల్, తాళ్లూరి నరేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, టిఏ,ఎఫ్.విఏలు పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ గ్రామసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ బి.మాణిక్యరావు, ఆర్ఐలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్‌రావు, వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఎమ్మార్పీఎస్ మహాప్రదర్శనను జయప్రదం చేయండి



***నేలకొండపల్లి, జనవరి 19 (ప్రభాతవార్త):***
వచ్చే ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో జరుగనున్న వేల గొంతులు, లక్ష డప్పుల మహాప్రదర్శనను జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మాదాసు వెంకన్న పిలుపు నిచ్చారు. హైదరాబాద్‌లో జరుగనున్న వేల గొంతులు, లక్ష డప్పుల మహాప్రదర్శనను విజయవంతం చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారరథం ఆదివారం నేలకొండపల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మాదాసు వెంకన్న మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ 59 ఉపకులాలకు రాజ్యాంగబద్దంగా వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జులు పొట్టపింజర బాలస్వామి, తోళ్ళ వెంకన్న, తోళ్ళ సురేష్, మండల ఎమ్మెస్పీ అధ్యక్షుడు చెరుకుపల్లి రాజేష్, నాయకులు పల్లెపొంగు భరణి, వడ్లమూడి హనుమంతరావు, పెద్దపాక విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టేకులతండాలో గడపగడపకు జ్యోతి సంకీర్తన



***కామేపల్లి, జనవరి 19 (ప్రభాతవార్త):***
కామేపల్లి మండలం టేకులతండాలో పెనుగంచిపోలు గురుస్వాములు,మండల గురుస్వాములు, తాళ్ళగూడెం తిరపతమ్మతల్లి ఆలయ గురుస్వాములు రామారావు స్వామి, కృష్ణస్వామి, నరేష్‌స్వామి, పవన్ స్వామిల ఆధ్వర్యంలో గడపగడపకు జ్యోతి సంకీర్తన, మహా అన్నదానంను ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంతో గ్రామమంతా తిరుపతమ్మ తల్లి సంకీర్తనలతో మారుమ్రోగింది.ఈ సందర్భంగా మహిళలు పసుపు, కుంకుమలతో గడప ముందుకు వచ్చి దేవతలను ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాలను ఉపాధ్యాయులు సపావట్ కిషన్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వీరన్న గురుస్వామి, సపవాట్ శంకర్, భూక్యానంద, రాజశేఖర్, చందా ప్రసాద్, సోమ్లా, సురేష్‌రెడ్డి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల క్రాస్ రోడ్, ఏన్కూరు ఆర్ అండ్ బి ప్రధాన రహదారిలో గుంతలను పూడ్చివేసిన ఆదేర్ల





***కామేపల్లి, జనవరి 19 (ప్రభాతవార్త):***
ముచ్చర్ల క్రాస్ రోడ్, ఏన్కూరు ఆర్ అండ్ బి ప్రధాన రహదారి గుంతలతో ప్రమాదభరితంగా ఉండటంతో ముద్దులపల్లి గ్రామానికి చెందిన ఆదెర్ల లక్ష్మీనారాయణ సొంత ఖర్చులతో ఆదివారం గుంతలను జేసీబీతో పూడ్చి వేశారు.రహదారి గుంతలమయం కావడం, ఆర్ అండ్ బి అధికారులు రిపేరు పనులు నిర్వహించకపోవడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.వాహనదారులు గాయాలతో ఆస్పత్రుల పాలవుతున్నారు.ప్రజలు అష్టకష్టాలు పడుతూ ప్రయాణాలను సాగిస్తున్నారు. ఆ రహదారిపై లక్ష్మీనారాయణ మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తుండగా రోడ్డు మొత్తం గుంతల మయం కావటం, వాహనదారులు, ప్రయాణీకులు నానా అవస్థలు పడుతుండడంను చూసి మానవతా దృక్పథంతో స్పందించి ఆయన తన సొంత ఖర్చులతో జేసీబీని వినియోగించి గుంతలను పూడ్చి వేశారు లక్ష్మీనారాయణ సేవా నిరతిని ప్రయాణీకులు, ప్రజలు, వాహనదారులు ప్రశంసించారు.స్వచ్ఛందంగా ముందుకు గుంతలను పూర్తి చేసి ఇక్కట్లు నివారించినందుకు లక్ష్మీనారాయణను అభినందించారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు అందించాలి

***కూసుమంచి, జనవరి 19 (ప్రభాత వార్త ) :***
పాలేరు నియోజకవర్గం లోని అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ బీసీ సంఘం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ పోశం నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దరఖాస్తులు పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆయన ఆదివారం విమర్శించారు. ఆరు గ్యారెంటీల మాదిరిగానే రేషన్ కార్డుల వ్యవహారం కూడా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.అర్హుల జాబితాను గ్రామసభల్లో, వార్డు సభల్లో నే నిర్ణయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని, ఎక్కడికి పోయ్యాయని ప్రశ్నించారు. కులగణనలో చేసిన ఎంక్వయిరీ ఏమైందని ప్రశ్నించారు. మళ్లీ గ్రామసభలు వార్డు సభలు పెట్టి దరఖాస్తులు చేసుకోండి అనటం కాంగ్రెస్ పార్టీ కాలయాపనకు నిదర్శనమని అన్నారు. ఈ సంవత్సర కాలం మొత్తం దరఖాస్తులు పెట్టుకొని ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయకపోతే తెలంగాణ బీసీ సంఘం తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మండల మాల కమిటీ గౌరవ సలహాదారుడుగా అంతోటి అచ్చయ్య

***కామేపల్లి, జనవరి 19 (ప్రభాతవార్త):***



కామేపల్లి మండల మాల కమిటీ గౌరవ అధ్యక్షులుగా మండల కేంద్రమైన కామేపల్లికి చెందిన అంతోటి అచ్చయ్య ఆదివారం ఎన్నికైయ్యారు. మండల పరిధిలోని కొత్తలింగాల లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో యూనిటీ ఆఫ్ మాల మండల కమిటీ సమావేశం అంతోటి అచ్చయ్య, కాశీమల్ల శాంతయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.అధ్యక్షులుగా ఉల్లోజి రమేష్, ఉపాధ్యక్షులుగా కన్నమాల వెంకన్న, దారా సుందర్‌రావు, దార్ల కృష్ణంరాజు, ఉబ్బని నాగార్జున, ప్రధాన కార్యదర్శిగా దారా బెంజిమెన్, కోశాధికారిగా కల్లేపల్లి అన్వేష్, సహాయ కార్యదర్శులుగా మాలపోలు గోపికృష్ణ, బియ్యని వినయ్ కుమార్, తలారి శ్యామూల్, మంచాల వెంకన్న,కాశీమల్ల కళ్యాణ చక్రవర్తిలు ఎన్నికైయ్యారు.అదే విధంగా కార్యవర్గ సభ్యులుగా గోరంట్ల రాములు, అల్లి రాజేష్, కొర్లపాటి బాలరాజు, గంపల నరేష్, బొందలవెంకటపాల్, గోరంట్ల రాంబాబు, కొప్పుల వీరయ్య, పుదారి హరికృష్ణ, ముప్పాల రాములు ఎన్నికైయ్యారు.సంఘ అభివృద్ధికి,లక్ష్య సాధనకు సైనికుల్లా పనిచేస్తామని నూతన కమిటీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## సబ్‌ప్లాన్ నిధులు దళితవాడలకే ఖర్చు చేయాలి



***నేలకొండపల్లి, జనవరి 19 (ప్రభాతవార్త):***
రాష్ట్ర ప్రభుత్వం సబ్‌ప్లాన్ నిధులను చట్ట ప్రకారం దళితవాడలకు మాత్రమే ఖర్చు చేయాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం జిల్లా నాయకుడు పాపిట్ల సత్యనారాయణ డిమాండ్ చేసారు. ఆదివారం నేలకొండపల్లి లోని కెవిపిఎస్ మండల కార్యాలయం నందు కెవిపిఎస్ మండల సంఘం జనరల్‌బాడీ సమావేశం సంఘం నాయకుడు పొట్టపింజర స్టాలిన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల కెవిపిఎస్ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటి అధ్యక్షుడుగా పెద్దపాక భాస్కరరావు, కార్యదర్శిగా పొట్టపింజర స్టాలిన్, ఉపాధ్యక్షుడుగా శ్యామలేటి నరేందర్‌తో పాటు మరొక 14మందితో కమిటి సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కెవిపిఎస్ సంఘం నాయకులు మందుల లచ్చయ్య, బొడ్డు మధు, చేకూరి నాగేశ్వరరావు, భూక్య రమేష్, బొడ్డు వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసూర్య సహస్రనామ స్తోత్ర పారాయణములు

***మేళ్లచెరువు జనవరి 19 (ప్రభాతవార్త)***
స్థానిక శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, వేణుగోపాలస్వామి ఆలయంలో ఆదివారం సందర్భంగా శ్రీసూర్య సహస్రనామ స్తోత్ర పారాయణ ములు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి.

# ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు

**ఎర్రుపాలెంలో మరో 50 పడకల ఆసుపత్రి**

**పర్యాటకంగా ఎర్రుపాలెం అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి కల్పన**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

*ఎర్రుపాలెం, జనవరి 19, (ప్రభాతవార్త):*





ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకోవడంతో మండల కేంద్రమైన ఎర్రుపాలెంలో మరో 50పడకల ఆసుపత్రిని నిర్మిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని నర్సింహాపురం గ్రామంలో ఏడు లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, బుచ్చిరెడ్డిపాలెంలో రూ.12లక్షలు, బనిగండ్లపాడు రూ.19.25లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే బనిగండ్లపాడు గ్రామంలో రూ.1.56కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో భట్టి విక్రమార్కకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎదురేగి ఘనస్వాగతం పలికారు. అలాగే సఖినవీడు గ్రామంలో భట్టి విక్రమార్కకు క్రేన్ సహాయంతో భారీ గజమాల వేసి ఘనంగా సన్మానించారు. మహిళలు హారతులు ఇచ్చారు. అనంతరం జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ బనిగండ్లపాడు ఆసుపత్రి భవనం నిర్మించుకున్నామని నేడు ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందన్నారు. బనిగండ్లపాడును ముఖ్య కూడలిగా మారుస్తున్నామని, కట్టలేరుపై బ్రిడ్జి, మధిర నుంచి నేరుగా లింక్ రోడ్డు ఏర్పాటు, మైలవరం రహదారి, ఎర్రుపాలెం రోడ్డు విస్తరణ వంటి కార్యక్రమాల ద్వారా బనిగండ్లపాడు అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. బనిగండ్లపాడు ఆసుపత్రిలో ఇంకనూ ఏమీ కావాలో ప్రణాళిక తయారుచేసి సమర్పించాలని వైద్యఆరోగ్యశాఖ అధికారిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ఆసుపత్రి పక్కనున్న జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని నిధులు మంజూరు చేసి పూర్వవైభవం తీసుకువస్తామని ప్రతిపాదనలు అందజేయాలని సూచించారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో మరో 50పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రెండు ఆసుపత్రులు మండల ప్రజలకు సేవలు అందిస్తాయని ఆయన అన్నారు. విద్యాపరంగా మండల అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ పకడ్బందీగా అమలుచేస్తామని స్పష్టం చేశారు. ఎర్రుపాలెం మండలంలో ఉన్న ఆహ్లాదకరమైన పరిస్థితులు, వాతావరణాన్ని ఆసరాగా వాడుకొని పర్యాటకంగా ఈ ప్రాంత అభివృద్ధికి ప్రణాళికలు తయారుచేశామని, జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద ఏకో పార్కు, ఇనిద్రమ్మ చెరువు, పేట చెరువు వద్ద పర్యాటక ప్రాజెక్టులుగా రాబోతున్నాయని తెలిపారు. పర్యాటకంగా ఎర్రుపాలెం మండల అభివృద్ధి చేయడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు ఇక్కడకు వచ్చి సమయం గడుపుతారని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. ఈనెల 26వతేదీ నుంచి వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎటువంటి షరతులు లేకుండా ఎకరాకు రూ.12వేలు చొప్పున రైతు భరోసా సహాయం అందిస్తామని, గ్రామసభలు నిర్వహించి ప్రజల సమక్షంలోనే అర్హుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. ఎవరైనా అర్హుల పేర్లు రాకపోతే గ్రామసభలో చెబితే అక్కడే లబ్ధిదారుల జాబితాలో పేర్లు నమోదు చేయటం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్‌కార్డు అందుతుందని, గ్రామాల్లో మాత్రమే అర్హుల జాబితా తయారవుతుందని, ప్రజలకు ఎటువంటి అపోహలు ఉండాల్సి అవసరం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు నిష్పక్షపాతంగా అర్హులను ఎంపిక చేసి పథకాలను అమలుచేస్తామని పేర్కొన్నారు. ప్రజాపాలనలో ప్రజాప్రభుత్వం ప్రజల సమక్షంలోనే నిర్ణయాలు ఉంటాయని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అనంతరం రూ.48లక్షలతో నిర్మించిన పెద్దగోపవరం సొసైటీ గోదామును ఆయన ప్రారంభించారు. తక్కెళ్లపాడులో రూ.13.50లక్షలు, సఖినవీడులో రూ.9.20లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి, ఆర్డీవో నర్సింహారావు, డీపీవో ఆశాలత, పీఆర్ ఈఈ వెంకటరెడ్డి, తహసీల్దార్ ఉషాశారద, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యుత్ రంగం కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**-సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

**-భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు**

*భద్రాచలం, (ప్రభాతవార్త) :*




విద్యుత్ రంగ కార్మికులు రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ప్రగతికి అందిస్తున్న సేవలకు వెలకట్టలేమని వారి సేవలను ఎంత కొనియాడినా తక్కువేనని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. ఆదివారం తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ముద్రించిన 2025 డైరీ వాల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే.ఈశ్వరరావు అధ్యక్ష వహించగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకం అమలులో విద్యుత్ రంగం కార్మికుల యొక్క శ్రమ కీలకమైందని గుర్తు చేశారు విద్యుత్తు ఉత్పత్తి పంపిణీ సక్రమంగా ఉంటేనే రాష్ట్ర ప్రగతి సక్రమంగా ఉంటుందని పేర్కొన్నారు. వరదలు వచ్చినా వర్షాలు వచ్చినా ప్రజలకు ఎటువంటి ఆటంకం లేకుండా 24 గంటలు సేవలందిస్తున్న విద్యుత్ రంగా కార్మికులు నిజమైన ప్రజా సేవకులను స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఆర్టిజన్లను కన్వర్షన్ చేయటం అన్మాన్ కార్మికులకు బిల్ కలెక్టర్లకు ఉద్యోగ భద్రత కల్పించడం ఈపీఎఫ్ నుండి జిపిఎఫ్ లోకి విద్యుత్తు రంగ ఉద్యోగులను కార్మికులను మార్చు చేయటం వంటి కీలకమైన సమస్యలపై కార్మికుల తరపున కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. పోరాటాల చరిత్ర గలిగిన సిఐటియు సంఘంలో హక్కుల కోసం మీరు నిర్వహించే పోరాటాలన్నీ విజయవంతం కావాలని ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.స్వామి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.కుమారా చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ జాయింట్ సెక్రెటరీ బొల్లి వెంకటరాజు, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ చంద్రారెడ్డి వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు ఎం.ప్రసాద్, కే మధు, సుధాకర్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు స్వప్న, వెంకటేశ్వరరావు, కుమారస్వామి, సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి, ఎన్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు ఆంజనేయులు, నాయకుల అంకిరెడ్డి నరసింహారావు, కొలగాని రమేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొనురాజు శ్రీనివాస్, పదిలం శ్రీనివాస్ బుడిగే రమేష్, లీలావతి, కలీం తదితరులు పాల్గొన్నారు.

## చిత్రకూట మండపంలో రాపత్తు ఉత్సవం

*భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :*

చిత్రకూటం మండలంలో రాపత్తు ఉత్సవం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం రామాలయం ప్రాంగణం అయిన చిత్రకూటమంటపంలో శ్రీ లక్ష్మణ సమేత సీతారామచంద్ర స్వామి వారికి రాపత్తు ఉత్సవం ఘనంగా జరిగింది. శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయన మహోత్సవాల్లో పగలపత్తు ఉత్సవాలు పూర్తికాగా ప్రస్తుతం స్వామివారికి రాపత్తు సేవలు జరుగుతున్నాయి. స్వామివారికి చిత్రకూటమండపంలో రాపత్తు సేవ జరిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని పల్లకిపై ఊరేగించి అక్కడ వెంచేసి ఉన్న అర్చక స్వాములు వేద పండితులు వేదాలను పఠించి దర్బారు సేవని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## దళితుల ఐక్యత కోసం పనిచేస్తా :తోటమల్ల రమణమూర్తి

*చర్ల, జనవరి 19 (ప్రభాతవార్త )*

దళితుల ఐక్యతే ప్రధాన ఎజెండాగా పనిచేస్తూ ముందుకు సాగుతామని జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కన్వీనర్ తోటమల్ల రమణమూర్తి అన్నారు. శనివారం పాల్వంచ పట్టణ కేంద్రంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్లో పాల్వంచ పట్టణ అధ్యక్షులు దారా చిరంజీవి అధ్యక్షతన ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు కాలే పుల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ మాల మహానాడు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో జాతీయ కార్యదర్శి,జిల్లా ఇన్ ఛార్జ్ అశోద భాస్కర్ సమక్షంలో నూతన జిల్లా కన్వీనర్ గా తోటమల్ల రమణమూర్తి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కన్వీనర్ గా ఎన్నికైన రమణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తూ దళితుల ఐక్యతే ప్రధాన ఎజెండాగా పని చేస్తామని వెల్లడించారు.జిల్లాలో మాలల సంక్షేమం కోసం శక్తి మేర కృషి చేస్తామని తెలిపారు.అలాగే త్వరలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్ రావు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పర్యటించి నియోజకవర్గ కమిటీలు, మండల కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తన నియామకానికి కృషి చేసిన జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు వల్లంటి రమేష్ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము లకు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు జిల్లా నియోజకవర్గ మండల మాల మహానాడు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


సబ్‌ఎడిటర్లు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు అనుభవం కలిగిన సబ్‌ఎడిటర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజనల్ మేనేజర్
సెల్ : 8008003364